News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :245 | ఖమ్మం | బుధవారం అక్టోబర్ 15, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# దొంగ ఓట్ల పేరుతో బీఆర్ఎస్ కొత్త నాటకం

- చెప్పుకోడానికి ఏమీలేకనే తప్పుడు ప్రచారం: మంత్రి వివేక్ వెంకటస్వామి
- ఈసీ స్పష్టత ఇచ్చినా రాద్ధాంతం చేస్తున్నది
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తర్వాత బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని కామెంట్
- కంటోన్మెంట్ ఫలితమే జూబ్లీహిల్స్‌లోనూ రిపీట్: పొన్నం
- పదేండ్లు దోచుకున్న చరిత్ర బీఆర్ఎస్‌ది: తుమ్మల



దొంగ ఓట్లు అంటూ బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నదని మంత్రి వివేక్ వెంకటస్వామి ఫైర్ అయ్యారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఉన్న ఓట్లే ఇప్పుడు ఉన్నాయని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పలు డివిజన్లలో

వివరాలు 2లో..



# చెంప పగులుద్ది.. బట్టలూడదీసి కొడతా..

- బీజేపీ స్టేట్ చీఫ్ ఎదుటే నేతల లొల్లి
- నేతకాని వెంకటేశ్ వర్సెస్ గోమాస శ్రీనివాస్
- వైరల్ అవుతున్న వీడియో

: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎదుటే మంచిర్యాల జిల్లా బీజేపీ నేతల మధ్య వర్గపోరు బహిర్గతమైంది. ఒకరినొకరు దూషణలకు దిగగా ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం నీల్వాయిలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ కుటుంబాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావు పరామర్శించారు. ఇక్కడే వివాదానికి తెరలే సింది. 'యేరా గిరా అంటే చెంప పగులుద్ది' అని పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేత పేర్కొనగా

'బట్టలూడదీసి కొడతా' అని పెద్దపెల్లి బీజేపీ అభ్యర్ధి గోమాసే శ్రీనివాస్ అనడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం పెరిగింది. ఈ క్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావు ఇద్దరిని సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది. బీజేపీ నేత కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన నేతలే రాష్ట్ర అధ్యక్షుడు ముందు ఒకరిపై ఒకరు దూషించుకోవడం

పార్టీ నేతల్లో చర్చంశంగా మారింది. 'మీరు నీల్వాయికి వచ్చింది కొట్టుకోవడం కోసమేనా' అంటూ ప్రతిపక్ష పార్టీల నేతలు సోషల్ మీడియాలో వీడియోను వైరల్ చేస్తున్నారు.

# వైద్యారోగ్య శాఖకు రూ.500 కోట్లు

తక్షణం విడుదలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం

ఆసుపత్రులను ప్రక్షాళన చేయాలని ఆదేశం



దశల వారీగా సర్కారు దవాఖానాలను ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్‌తోపాటు,

వివరాలు 2లో..

## హైదరాబాద్ మహేశ్వరంలో KCR రిసార్ట్స్ లో రేవ్ పార్టీ భగ్నం...




ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో డ్రగ్స్ వాడకం, రేవ్ పార్టీల కల్చర్ పెరిగిపోతోంది. రేవ్ పార్టీలు చట్టానికి విరుద్ధమని ప్రభుత్వం, పోలీసులు హెచ్చరిస్తున్నప్పటికీ పెద్దగా మార్పు రావడంలేదు. ముఖ్యంగా సిటీ శివారు ప్రాంతాల్లోని రిసార్ట్స్, ఫామ్ హౌస్ లు రేవ్ పార్టీలకు అడ్డాగా మారుతున్నాయి.. హైదరాబాద్ మహేశ్వరంలో రేవ్ పార్టీ భగ్నం చేశారు


వివరాలు 2లో..

## బీజేపీ, బీఆర్ఎస్ మాట మార్చాయి..

### బీసీ రిజర్వేషన్లపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

40 పేజీలతో సుప్రీంలో ఎస్ఎల్పీ న్యాయం జరుగుతుందనే నమ్మకముంది

ఢిల్లీ: అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయిస్తూ చేసిన తీర్మానానికి బీజేపీ, బీఆర్ఎ స్ మద్దతు ఇచ్చి ఇప్పుడు మాట మార్చాయని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఇవాళ ఢిల్లీలో సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింగ్వీతో భేటీ అయ్యారు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ పై చర్చించారు.



వివరాలు 2లో..

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

### 60 మందితో పార్టీ అగ్రనేత మల్లోజుల సరెండర్..!

హైదరాబాద్: ఆపరేషన్ కగార్?తో అతలాకుతలమైన మావోయిస్ట్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను అలియాస్ అభయ్ సరెండర్ అయ్యారు. దాదాపు 60 మందితో కలిసి మహారాష్ట్రలోని గడ్చిరౌలి పోలీసుల ముందు మల్లోజుల లొంగిపోయారు. మావోయిస్టు పార్టీలో అగ్రనేతగా ఉన్న మల్లోజుల వేణుగోపాల్ రావు ఇటీవల పార్టీ ప్రస్తుత విధానాలపై తీవ్ర



అసంతృప్తి వ్యక్తం చేస్తూ లేఖ రాసిన విషయం తెలిసిందే. ఆయుధాలు వీడాలని

వివరాలు 2లో..

## అమెరికా టారిఫ్ లు భారత్ ను ఏమీ చేయలేవు

- భారత జీడీపీ వృద్ధి అంచనాను 6.6 శాతానికి పెంచిన ఐఎంఎఫ్
- 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది వర్తిస్తుందని వెల్లడి
- అమెరికా అధిక సుంకాలు విధించినా తగ్గని వృద్ధి వేగం
- బలమైన దేశీయ వినియోగమే వృద్ధికి కారణమని నివేదికలో వెల్లడి
- ప్రపంచానికి భారత్ కీలక వృద్ధి చోదక శక్తిగా మారిందని ఐఎంఎఫ్ ప్రశంస
- ఇటీవలే ప్రపంచ బ్యాంకు సైతం భారత వృద్ధి అంచనాను పెంచింది

వివరాలు 2లో..



## నైరుతి రుతుపవనాల తిరోగమనం... ఐఎండీ అంచనాలు

- ఈశాన్య రాష్ట్రాల నుంచి పూర్తిగా వైదొలగిన నైరుతి రుతుపవనాలు
- గతేడాది మాదిరిగానే అక్టోబర్ 14నే నిష్క్రమణ
- శీతాకాలానికి నాంది పలికిన రుతుపవనాల నిష్క్రమణ
- రానున్న రోజుల్లో పొడి వాతావరణం, స్పష్టమైన ఆకాశం
- కొద్ది రోజుల్లో దేశమంతటా వీడ్కోలు పలకనున్న నైరుతి
- ఈ ఏడాది ఈశాన్యంలో సాధారణంగానే వర్షపాతం



దేశంలోని ఈశాన్య ప్రాంతం నుంచి నైరుతి రుతుపవనాలు మంగళవారం పూర్తిగా నిష్క్రమించినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అధికారులు ప్రకటించారు. సరిగ్గా గతేడాది (2024) కూడా ఇదే తేదీన, అంటే అక్టోబర్ 14నే, రుతుపవనాలు ఈ ప్రాంతం నుంచి వెనుదిరగడం ఒక ఆసక్తికరమైన అంశం. ఈ నిష్క్రమణతో ఈశాన్య రాష్ట్రాల్లో వర్షాకాలం ముగిసి, శీతాకాలానికి అధికారికంగా తెరలేచినట్లయింది. వాతావరణ శాఖ అధికారి ఒకరు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈశాన్యంలోని ఎనిమిది రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అసోం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపురల నుంచి రుతుపవనాలు పూర్తిగా వెనుదిరిగాయి.

వివరాలు 2లో..

## ఐక్లౌడ్ పాస్‌వర్డ్ ఇవ్వాల్సిందే..

### ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు ఆదేశం



- పాస్‌వర్డ్ మర్చిపోయాను అంటే కుదరదు.. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు స్పష్టం
- సిట్ పిలిచినప్పుడు ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో పాస్‌వర్డ్ రీసెట్ చేయాలని సూచన
- ప్రభాకర్ రావు దర్యాప్తునకు సహకరించడం లేదని కోర్టుకు తెలిపిన తెలంగాణ ప్రభుత్వం
- తదుపరి విచారణ వరకు ప్రభాకర్ రావు అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కొనసాగింపు

వివరాలు 2లో..

## జగన్ ఆస్తుల వివాదంలో కీలక పరిణామం



- జగన్‌కు షాక్.. చెన్నై ఎన్సీఎల్ఎటీ మధ్యంతర ఉత్తర్వులు
- సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ కేసులో కీలక పరిణామం
- హైదరాబాద్ ఎన్సీఎల్‌ఏటీ ఉత్తర్వులపై స్టే

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డికి చెన్నైలోని జాతీయ కంపెనీ లా అప్పీలేట్ ట్రైబ్యునల్ (ఎన్సీఎల్ఏటీ) నుంచి ఎదురుదెబ్బ తగిలింది. జగన్, ఆయన భార్య వై.భారతి, తల్లి వై.విజయమ్మ పేర్లలో ఉన్న సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ షేర్ల వివాదంపై ఎన్సీఎల్ఏటీ చెన్నై బెంచ్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

వివరాలు 2లో..

## తొలి భారతీయుడిగా తెలుగు తేజం రికార్డు..

### 9వ శిఖరాన్నీ అధిరోహించిన కర్నూలు వాసి

- ప్రపంచంలోని 14 ఎత్తైన శిఖరాల్లో 9వ దాన్ని అధిరోహించిన తమ్మినేని భరత్
- ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా కర్నూలు వాసి రికార్డు
- చైనాలోని చో ఓయూ పర్వతాన్ని మంగళవారం విజయవంతంగా అధిరోహణ
- ఈ విజయం యువతకు అంకితమన్న పర్వతారోహకుడు భరత్
- కొడుకు విజయంపై కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాలు



వివరాలు 2లో..

# జగన్ ఆస్తుల వివాదంలో కీలక పరిణామం

**మొదటి పేజీ తరువాయి**

వైఎస్ విజయమ్మకు చెందిన 99.75 శాతం వాటాను కొనసాగించాలని ఆదేశించింది. అయితే, వాటాల బదలాయింపు లాంటి చర్యలకు పాల్పడరాదని ఇరు పక్షాలను ఆదేశించింది. రిజిస్టర్‌లో సభ్యుల షేర్లను సవరించాలంటూ ఎన్సీఎల్‌టీ ఇచ్చిన ఉత్తర్వుల అమలుపై కోర్టు ధిక్కరణ చర్యలేవీ చేపట్టబోమని జగన్, భారతి రెడ్డిల తరపు న్యాయవాది ఇచ్చిన హామీని రికార్డు చేసింది.

ఎన్‌సీఎల్‌టీ తీర్పుపై సవాల్

ఇటీవల హైదరాబాద్ ఎన్సీఎల్‌టీ బెంచ్ జగన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ తీర్పులో కంపెనీ షేర్ల బదిలీ చట్టవిరుద్ధమని పేర్కొని, జగన్, భారతి, విజయమ్మ షేర్ హోల్డర్ హక్కులను పునరుద్ధరించాలని ఆదేశించింది. అయితే, ఈ తీర్పును సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ కంపెనీ, వైఎస్ విజయమ్మ వేరువేరుగా సవాలు చేస్తూ, చెన్నైలోని ఎన్‌సీఎల్‌ఏటీని ఆశ్రయించడం జరిగింది.

మధ్యంతర ఉత్తర్వులతో స్టేటస్ కో

విచారణ చేపట్టిన చెన్నై ఎన్‌సీఎల్‌ఏటీ బెంచ్ "ప్రస్తుత స్థితిని కొనసాగించాలి" అని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. "ఇరుపక్షాలు తదుపరి విచారణ వరకు తమ షేర్ హోల్డర్ హక్కులను వినియోగించకూడదు" అని ఎన్‌సీఏల్‌ఏటీ స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వుల కారణంగా, ప్రస్తుతం జగన్ కుటుంబానికి లభించిన షేరుహోల్డర్ హక్కులు తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి.

# నైరుతి రుతుపవనాల తిరోగమనం... ఐఎండీ అంచనాలు

**మొదటి పేజీ తరువాయి**

దీని ప్రభావంతో ఆయా ప్రాంతాల్లో వాయువ్య దిశ నుంచి పొడి గాలులు వీయడం ప్రారంభమైందని, రానున్న రోజుల్లో గాలిలో తేమ తగ్గి, ఆకాశం చాలావరకు నిర్మలంగా ఉంటుందని తెలిపారు. ఈ మార్పులతో పర్వత ప్రాంతాలు రానున్న వారాల్లో చల్లటి, పొడి వాతావరణానికి సిద్ధమవుతున్నాయి. ఈ ఏడాది దేశంలోకి మే 24న కేరళ ద్వారా ప్రవేశించిన నైరుతి, రెండు రోజుల తర్వాత మే 26న ఈశాన్య ప్రాంతంలోకి అడుగుపెట్టింది. గత ఏడాదుల మాదిరిగానే ఈసారి కూడా ఈశాన్యంలో రుతుపవనాలు సాధారణంగానే ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. అయితే, అసోం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ రాష్ట్రాల్లో మాత్రం రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. కేవలం ఈశాన్య రాష్ట్రాల నుంచే కాకుండా పశ్చిమ బెంగాల్‌తో సహా తూర్పు భారతదేశంలోని చాలా ప్రాంతాల నుంచి కూడా రుతుపవనాలు నిష్క్రమించాయని ఐఎండీ తెలిపింది. రానున్న కొద్ది రోజుల్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణతో పాటు దేశంలోని మిగిలిన ప్రాంతాల నుంచి కూడా రుతుపవనాల నిష్క్రమణకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అధికారులు అంచనా వేశారు.

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

**మొదటి పేజీ తరువాయి**

ఆయన పిలుపునిచ్చారు. మల్లోజుల లేఖ మావోయిస్టు పార్టీలో తీవ్ర కలకలం రేపింది. ఆయన లేఖను పార్టీలోని మరో వర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. ఆయుధాలు వీడి పోరాటాన్ని విరమించాలనేది మల్లోజుల వ్యక్తిగత అభిప్రాయమని కౌంటర్ ఇచ్చింది. ఆపరేషన్ కగార్?లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు చనిపోవడంతో పార్టీ నెక్స్ట్ సుప్రీం కమాండర్ రేసులో మల్లోజుల వేణుగోపాల్ ముందు వరుసలో ఉన్నారు. కానీ తెలంగాణకు చెందిన తిప్పిరి తిరుపతి నంబాల తర్వాత మావోయిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలో మల్లోజుల అస్త్రసన్యాసం తీసుకుని పోలీసులు ఎదుట లొంగిపోవడం మావోయిస్టు పార్టీలో ప్రకంపనలు రేపుతోంది. కాగా, మల్లోజుల వేణుగోపాల్ రావు సోదరుడు మల్లోజుల కోటేశ్వర్ రావు కూడా మావోయిస్టే. మల్లోజుల కోటేశ్వర్ రావు అలియాస్ కిషన్ జీ కూడా మావోయిస్టు పార్టీ అగ్రనేతనే. బెంగాల్ ఎన్ కౌంటర్లో కిషన్ జీ చనిపోయారు. కిషన్ జీ భార్య మైనక్క కూడా మావోయిస్టే. ఆమె కూడా ఇటీవలే తెలంగాణ పోలీసులు ముందు లొంగిపోయారు. ఓ వైపు ఆపరేషన్ కగార్?తో దిక్కుతోచని స్థితిలో ఉన్న మావోయిస్టు పార్టీకి.. పార్టీ అగ్రనేతలు కొందరు ఎన్ కౌంటర్లో చనిపోవడం, ఇంకొందరు పోలీసులు ముందు లొంగిపోవడంతో పార్టీ చరిత్రలో ఇప్పటి వరకు చూడని సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది.

# బీజేపీ, బీఆర్ఎస్ మాట మార్చాయి..

**- మొదటి పేజి తరువాయి**

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ 40 పేజీలతో కూడిన ఎస్ఎల్పీ దాఖలు చేసినట్టు చెప్పారు. హైకోర్టు జీవో నంబర్ 9 పై విధించిన స్టే ఎత్తి వేయాలని కోరినట్టు చెప్పారు. తెలంగాణలో అత్యంత శాస్త్రీయంగా నిర్వహించిన కుల గణన అంశాలను పిటిషన్ లో నివేదించామన్నారు. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని నమ్మకం ఉందని మహేశ్ గౌడ్ చెప్పారు.

# హైదరాబాద్ మహేశ్వరంలో KCR రిసార్ట్స్ లో రేవ్ పార్టీ భగ్నం...

**- మొదటి పేజి తరువాయి**

పోలీసులు. మంగళవారం ( అక్టోబర్ 14 ) మహేశ్వరంలోని కే చంద్రారెడ్డి రిసార్ట్స్ పై దాడి చేసిన పోలీసులు రేవ్ పార్టీని భగ్నం చేశారు. ఏపీకి చెందిన ఫర్టిలైజర్ కంపెనీ డీలర్లకు మందు, అమ్మాయిలతో పార్టీ ప్లాన్ చేయగా.. రాచకొండ ఎస్ఓటీ పోలీసులు భగ్నం చేశారు. పార్టీలో లిక్కర్ కోసం పోలీసుల అనుమతి తీసుకున్న కంపెనీ యజమాని అమ్మాయిలను డ్యాన్సర్లను కూడా అరెంజ్ చేశాడు. డైల్ 100 కు వచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగారు ఎస్ఓటీ పోలీసులు. రేవ్ పార్టీపై సమాచారం అందుకున్న పోలీసులు ఆకస్మిక దాడి చేసి పార్టీలోని లిక్కర్ తో పాటు అమ్మాయిలను కూడా అదుపులోకి తీసుకున్నారు. పార్టీలో లిక్కర్ కు అనుమతి ఉన్నప్పటికీ అమ్మాయిలు, డ్యాన్సర్లను అరెంజ్ చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు పోలీసులు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రేవ్ పార్టీలు చట్ట విరుద్ధమని..ఇలాంటి పార్టీలకు రిసార్ట్స్ రెంట్ ఇవ్వద్దని రిసార్ట్స్ నిర్వాహకులకు సూచించారు పోలీసులు.

# కొత్త వారికే చాన్స్.. డీసీసీ చీఫ్ లుగా పాత వాళ్లకు అవకాశం లేదు

**మొదటి పేజీ తరువాయి**

సూచనలను వివరించారు. డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకొనే వారు కనీసం ఐదేండ్ల పాటు నిరంతరాయంగా కాంగ్రెస్ సభ్యుడిగా క్రమశిక్షణతో ఉండాలన్నారు. అలా లేని వారిని ఏఐసీసీ పరిశీలకులు తొలగిస్తారని చెప్పారు.

ఇప్పుడు పనిచేసే డీసీసీ అధ్యక్షులకు రెండో సారి ఎట్టి పరిస్థితిలోనూ అవకాశం ఉండదని అన్నారు. పార్టీ ప్రజాప్రతినిధుల దగ్గరి బంధువులకు కూడా చాన్స్ ఉండదని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా నాయకులకు ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. ఏఐసీసీ పరిశీలకులతో నాయకులు వ్యక్తిగత సంభాషణలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. జిల్లాల్లోని సమావేశాలు అక్కడి నాయకుల ఇండ్లలో గాని వారి వ్యక్తిగత కార్యాలయాల్లో గానీ పెట్టవద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో లేదా అందరికీ అందుబాటులో ఉండే ప్రాంతంలో నిర్వహించాలని సూచించారు. అలాగే ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓట్ చోరీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కనీసం వంద మంది సంతకాలు చేయించి పంపించాల్సి ఉంటుందని అన్నారు.

# వైద్యారోగ్య శాఖకు రూ.500 కోట్లు

**- మొదటి పేజి తరువాయి**

వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా తదితరులతో సీఎం సమీక్ష నిర్వహించారు. శాఖలో ఇటీవల చేపట్టిన బ్రాండింగ్ పనులు, సంస్కరణల గురించి మంత్రి దామోదర్.. సీఎంకు వివరించారు. ఆరోగ్య శాఖలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై క్రిస్టినా ప్రజంటేషన్ ఇచ్చారు. నిర్మాణంలో ఉన్న 'టిమ్స్' ఆసుపత్రులతోపాటు, వైద్య కళాశాలల నిర్మాణాలకు అయ్యే వ్యయంపై సీఎం ఆరా తీశారు. ఆరోగ్యశాఖను పూర్తిస్థాయిలో సంస్కరించాలని, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తక్షణ అవసరాలకు రూ.500 కోట్లు విడుదల చేస్తున్నట్టు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆరోగ్యశాఖకు రావాల్సిన నిధులపైనా ఈ సందర్భంగా చర్చించారు. తొలుత వాటిపై దృష్టిసారించాలని, మ్యాచింగ్ గ్రాంట్‌గా రాష్ట్రం విడుదల చేయాల్సిన 40 శాతం నిధులను వెంటనే ఇస్తామని సీఎం భరోసా ఇచ్చారు. భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తయితే.. రోగులకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు.

**నేడు వడ్డేపల్లికి ముఖ్యమంత్రి**

సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం హనుమకొండ పట్టణంలోని వడ్డేపల్లికి వెళ్లనున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి స్మారక కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# దొంగ ఓట్ల పేరుతో బీఆర్ఎస్ కొత్త నాటకం

**- మొదటి పేజి తరువాయి**

బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించారు.

ఈ సమావేశాల్లో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, ఉప ఎన్నికల ఇన్‌చార్జ్ మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావుతో పాటు మంత్రి సీతక్క తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో చెప్పేందుకు ఏమీ లేకపోవడంతోనే దొంగ ఓట్లు అంటూ బీఆర్ఎస్ కొత్త నాటకానికి తెరలేపిందని మండిపడ్డారు. "జూబ్లీహిల్స్‌లో ఏవో అక్రమాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నది. ఓటర్ లిస్టులను కాంగ్రెస్ తయారు చేయదు. ఈసీ తయారు చేస్తుంది. గతంలో ఉన్న ఆ 43 ఓట్లు ఇప్పుడూ ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అవే ఓట్లు ఉన్నాయి. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం కొత్తగా ఆ ఓట్లు రాలేదు. దీనిపై ఈసీ స్పష్టత ఇచ్చిన తర్వాత కూడా బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తున్నది. ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసమే. కాంగ్రెస్ ను బద్నాం చేసేందుకే. అయినా తెలంగాణ సమాజం బీఆర్ఎస్ మాటలను నమ్మే పరిస్థితి లేదు. గత పదేళ్లుగా ఆ పార్టీని నమ్మి మోసపోయామనే ...గత అసెంబ్లీ ఎన్నికల్లో జనం కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు" అని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ చేసిందేమీ లేదు..**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖాళీ అయిపోతుందని మంత్రి వివేక్ అన్నారు. "గత పదేండ్ల పాటు రాష్ట్రంలో రావణాసురుడి పాలన సాగింది. దాన్ని తెలంగాణ ప్రజలందరూ చూశారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో 'కారు..సారు..పదహారు' అని గొప్పగా ప్రచారం చేసుకున్నా సున్నా సీట్లు ఇచ్చారు. పదేండ్ల పాలనలో రాష్ట్రానికి బీఆర్ఎస్ ఒరగబెట్టింది ఏమీలేదు. రెండేండ్లలో మేం ఎంతో చేశాం. గత రెండు నెలల్లోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్..యువకుడు, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఉత్సాహంగా పనిచేసే శక్తివంతమైన నేత. నవీన్ గెలిస్తే అసెంబ్లీలో జూబ్లీహిల్స్ తరఫున ఒక బలమైన గొంతు ఉంటుంది. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుంది.

ఈ నియోజకవర్గంలోని గోకుల్ థియేటర్ దగ్గర ఒక కార్మికుడి దీనస్థితిని ఆనాడు చూసి చలించిపోయిన కాకా వెంకటస్వామి..కేంద్ర మంత్రి హోదాలో ఆ వెంటనే పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి కార్మికుల సంక్షేమానికి పాటుపడ్డారు" అని గుర్తు చేశారు. ఎన్నికలైన తర్వాత కూడా తాము ఇక్కడే ప్రజల మధ్య ఉంటామని, ప్రజలతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటామని చెప్పారు. కాగా, ప్రజలతో కలిసి చాయ్ తాగిన వివేక్.. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**దొంగ ఓట్లు మాకు అక్కర్లేదు: పొన్నం**

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కొట్టిన దెబ్బకు బీఆర్ఎస్ గూబ గుయ్యిమన్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక ఫలితమే ఇప్పుడు జూబ్లీహిల్స్‌లోనూ రిపీట్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. దొంగ ఓట్లు అంటూ బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నదని, దొంగ ఓట్లు కాంగ్రెస్‌కు అవసరం లేదన్నారు. "చనిపోయిన బాధ ఎవరికైనా ఉంటుంది. కానీ రాజకీయ వేదికలపై కన్నీరు కార్చి సానుభూతితో ఓట్లు సంపాదించుకోవాలని అనుకోవడం సరైంది కాదు. మాగంటి గోపీనాథ్ భార్య, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను ఏడువుమని ఆ పార్టీ నేతలే ప్రోత్సహిస్తున్నారు. సునీతపై మాకు సానుభూతి ఉంది. అయితే బీఆర్ఎస్ రాజకీయ లబ్ధి కోసం ఆమెను ఏడువుమని కేటీఆర్, హరీశ్ రావు ఇబ్బంది పెడుతున్నారు" అని అన్నారు.

మళ్లీ దోచుకోవాలని బీఆర్ఎస్ చూస్తున్నది: తుమ్మల

పదేండ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్న చరిత్ర బీఆర్ఎస్‌ది అని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మండిపడ్డారు. ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో గెలిచి మళ్లీ దోచుకోవాలని చూస్తున్నదని ఫైర్ అయ్యారు. "ఒక మహిళను రోడ్డు మీదకు తీసుకువచ్చి కన్నీళ్లు పెట్టించి బీఆర్ఎస్ నాటకాలు చేస్తున్నది. తద్వారా జనంలో సానుభూతి పొందాలని చూస్తున్నది" అని అన్నారు.

# ఐక్లౌడ్ పాస్‌వర్డ్ ఇవ్వాల్సిందే..

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయన తన ఐక్లౌడ్ సహా ఇతర క్లౌడ్ ఖాతాల ఐడీ, పాస్‌వర్డ్‌లను ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) తప్పనిసరిగా అందించాలని మంగళవారం స్పష్టం చేసింది. ఈ కేసులో ఆయన అరెస్ట్‌పై మధ్యంతర రక్షణను పొడిగిస్తూనే, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ఆదేశించింది. తాను తన ఐక్లౌడ్ ఖాతా పాస్‌వర్డ్‌ను మర్చిపోయానని, అది చాలా పాతదని ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం, సిట్ ఎప్పుడు పిలిచినా ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో పాస్‌వర్డ్‌ను రీసెట్ చేసి, యాక్టివేట్ చేయాలని ఆదేశించింది. విచారణ బృందానికి అవసరమైన పూర్తి సమాచారాన్ని అందించాలని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ప్రభాకర్ రావు దర్యాప్తునకు సహకరించకపోవడం వల్ల కేసులో పురోగతి లేదని తెలిపారు. ఆయన తన డివైజ్‌లను ఫార్మాట్ చేసి కీలకమైన ఎలక్ట్రానిక్ ఆధారాలను నాశనం చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ఈ ఆరోపణలను ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది డి.ఎస్. నాయుడు ఖండించారు. తన క్లయింట్ వ్యక్తిగత ఐక్లౌడ్ పాస్‌వర్డ్ మినహా అడిగిన అన్ని వివరాలనూ సిట్‌కు ఇచ్చారని, ఇప్పటికే 11 సార్లు విచారణకు హాజరై 18 గంటల పాటు ప్రశ్నలకు సమాధానమిచ్చారని తెలిపారు. భద్రతా నిబంధనల ప్రకారమే డిపార్ట్‌మెంట్ కంప్యూటర్ నిపుణులు డేటాను తొలగించారని, అందులో తన క్లయింట్ పాత్ర లేదని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభాకర్ రావు నేతృత్వంలోని ప్రత్యేక బృందం ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, జర్నలిస్టులు, చివరికి న్యాయమూర్తుల ఫోన్లను కూడా అక్రమంగా ట్యాపింగ్ చేసిందన్నది ప్రధాన ఆరోపణ. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేసి అమెరికా వెళ్లారు. ఈ కేసు వెలుగులోకి రావడంతో ఆయన పేరు నిందితుల జాబితాలో చేరింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో జూన్ 8న భారత్‌కు తిరిగి వచ్చి విచారణను ఎదుర్కొంటున్నారు.

# తొలి భారతీయుడిగా తెలుగు తేజం రికార్డు..

కర్నూలుకు చెందిన పర్వతారోహకుడు తమ్మినేని భరత్ (36) భారత పర్వతారోహణ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. ప్రపంచంలో అత్యంత ఎత్తైన 14 పర్వత శిఖరాలలో తొమ్మిదింటిని విజయవంతంగా అధిరోహించి, ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా ఆయన రికార్డు సృష్టించారు. చైనాలో ఉన్న, ప్రపంచంలో ఆరవ ఎత్తైన పర్వతమైన 'చో ఓయూ' (8,188 మీటర్లు) శిఖరాన్ని మంగళవారం ఉదయం 8:55 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఆయన అధిరోహించారు. ఈ విజయంతో తొమ్మిది 8,000 మీటర్ల శిఖరాలను పూర్తి చేసినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. 2017లో ఎవరెస్ట్‌తో మొదలైన భరత్ ప్రస్థానం, మనస్లు, లోట్సే, అన్నపూర్ణ, కాంచనగంగ వంటి పలు శిఖరాలను అధిగమించి నేడు ఈ స్థాయికి చేరింది.

బేస్ క్యాంప్ నుంచి పంపిన సందేశంలో భరత్ తన అనుభవాలను పంచుకున్నారు. "సెప్టెంబరు 30న బేస్ క్యాంపునకు చేరుకున్నా, కానీ తీవ్రమైన ప్రతికూల వాతావరణం వల్ల ముందుకు వెళ్లలేకపోయాం. ఈ నెల 12న వేగంగా శిఖరాగ్రానికి పయనమయ్యాం" అని ఆయన వివరించారు. "ఇది కేవలం నా వ్యక్తిగత విజయం కాదు, భారత సాహస క్రీడల సత్తాకు నిదర్శనం. ఈ విజయాన్ని దేశంలోని యువ సాహస క్రీడాకారులకు అంకితం చేస్తున్నాను" అని భరత్ పేర్కొన్నారు.

కేవలం వ్యక్తిగత రికార్డులకే పరిమితం కాకుండా, భరత్ ఎందరో యువ పర్వతారోహకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఆయన మిత్రుడు దీపాంజన్ దాస్ మాట్లాడుతూ, "గత దశాబ్ద కాలంగా భరత్ కొత్త తరం పర్వతారోహకులకు మార్గదర్శకుడిగా ఉన్నారు. ఆయన నేతృత్వంలోనే అంధురాలైన చోన్జిన్ అంగ్మో ఎవరెస్ట్‌ను అధిరోహించి ప్రపంచ రికార్డు సృష్టించారు" అని తెలిపారు.

**భరత్ ఘనత దేశానికే గర్వకారణం: తల్లి సుశీల**

కర్నూలుకు చెందిన వ్యాపారి స్వర్గీయ నాగరాజు, సుశీల దంపతుల కుమారుడే భరత్. తన కొడుకు సాధించిన ఘనత దేశానికే గర్వకారణమని తల్లి సుశీల, అక్కలు రాజీ, బిందు ఆనందం వ్యక్తం చేశారు. ఊటీలో బీటెక్ పూర్తి చేసిన భరత్, చిన్నప్పటి నుంచి ఉన్న ఆసక్తితో 2012 నుంచి పర్వతారోహణలో శిక్షణ తీసుకుంటున్నారని, తమ ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని వారు తెలిపారు. మిగిలిన ఐదు శిఖరాలు పాకిస్తాన్‌లో ఉండటంతో, ప్రస్తుతం అవి భారత పర్వతారోహకులకు అందుబాటులో లేవు.

# అమెరికా టారిఫ్ లు భారత్ ను ఏమీ చేయలేవు

అంతర్జాతీయంగా నెలకొన్న వాణిజ్య సవాళ్లను అధిగమిస్తూ భారత ఆర్థిక వ్యవస్థ బలంగా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మంగళవారం భారత్‌కు శుభవార్త చెప్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారత జీడీపీ వృద్ధి అంచనాను 6.4 శాతం నుంచి 6.6 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. భారత ఎగుమతులపై అమెరికా భారీ సుంకాలను విధించినప్పటికీ, దేశీయంగా బలమైన పనితీరు కారణంగా ఈ అంచనాను సవరించినట్లు తన 'వరల్డ్ ఎకనమిక్ ఔట్‌లుక్' నివేదికలో స్పష్టం చేసింది.

2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) భారత ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని, గత ఏడాది కాలంలో ఇదే అత్యధికమని ఐఎంఎఫ్ గుర్తు చేసింది. ముఖ్యంగా దేశంలో ప్రైవేటు వినియోగం బలంగా ఉండటమే ఈ వృద్ధికి ఊతమిచ్చిందని తెలిపింది. ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల ద్వారా వినియోగ వస్తువులపై పన్నులను తగ్గించడంతో దేశీయ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని, ఇది అమెరికా సుంకాల ప్రభావాన్ని అధిగమించడానికి సహాయపడుతుందని నివేదికలో పేర్కొంది. ఇటీవలే ప్రపంచ బ్యాంకు సైతం భారత వృద్ధి అంచనాను 6.3 శాతం నుంచి 6.5 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఐఎంఎఫ్ కూడా అదే బాటలో పయనించడం భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతను సూచిస్తోంది.

ఈ సందర్భంగా ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టలినా జార్జియేవా భారత్‌పై ప్రశంసలు కురిపించారు. మారుతున్న ప్రపంచ ఆర్థిక క్రమంలో చైనా వృద్ధి నెమ్మదిస్తుండగా, భారత్ ప్రపంచానికి కీలకమైన వృద్ధి ఇంజిన్‌గా అభివృద్ధి చెందుతోందని ఆమె కొనియాడారు. అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇంకా పూర్తిగా గడ్డు పరిస్థితుల నుంచి బయటపడలేదని, రాబోయే రోజుల్లో సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. వర్ధమాన దేశాల వృద్ధి రేటు 2026 నాటికి 4 శాతానికి పరిమితం కావచ్చని ఐఎంఎఫ్ అంచనా వేసింది.

# ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు వడ్లకొండా శంకరమ్మ స్లాబ్ పూర్తి నిర్మాణం.

- ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామ శాఖ నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 14.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు వడ్లకొండ శంకరమ్మ స్లాబ్ పూర్తి చేసినారు.

లబ్ధిదారులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఇల్లు లేక చాలా ఇబ్బందులకు గురి అయినానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇల్లు నాకు రావడం జరిగిందని ఈరోజు స్లాబు పూర్తిగా నిర్మాణం చేసుకున్నామని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇల్లు పూర్తి అయినందున చాలా సంతోషంగా ఉన్నదని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ పెద్దలు ఎస్కే రసూల్ పులిపాలుపుల రాములు గౌడ్ కాడిగళ్ల లింగయ్య ఆకుల మల్లేశం రవి గ్రామ సెక్రెటరీ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అల్పాహార వితరణ



**పలమనేరు, అక్టోబర్ 14, సీకేన్యూస్.**
పలమనేరు సామాజిక సేవా కార్యకర్త పి మధుమోహన్రావు ఈరోజు అల్పాహార వితరణ చేశారు


పలమనేర్ పట్టణంలో అన్నదాన వితరణ చేయడంతో పాటు వాటర్ బాటిల్స్ కూడా అందజేశారు

అన్నదాన గ్రహీతలు మాట్లాడుతూ... ఆకలిగా ఉన్న వారికి అన్నం పెట్టడం పరమాత్మకు సేవ చేయడమేనని ఈ సందర్భంగా వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మధుమోహన్రావు మాట్లాడుతూ... ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని ఇకపై కూడా భగవంతుడు శక్తి ఇచ్చిన మేరకు చేస్తూనే ఉంటానని విమర్శలు పట్టించుకోనని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# తాసిల్దార్ కార్యాలయంలో మీసేవ ఇంటర్నెట్ యజమాన్యం తో సమావేశం

తాసిల్దార్ శివప్రసాద్



**అక్టోబర్ 14 (సీ కే న్యూస్) చేగుంట /**చేగుంట మండల కేంద్రంలో మంగళవారం నాడు ఉదయం 11:00 గంటలకి తహశీల్దార్ కార్యాలయములో చేగుంట మండలములోని ఉన్న అన్ని మీసేవ మరియు ఇంటర్నెట్ సెంటర్ వారితో తహశీల్దార్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. వారి వద్దకి వచ్చిన దరఖాస్తుదారులను భూ భారతి, కళ్యాణ లక్ష్మీ మరియు ఇతర మీసేవ దృవపత్రముల విషయంలో దరఖాస్తూకు చెల్లించాల్సిన డబ్బులకంటే ఎక్కువ డబ్బులు వసులు చేయకూడదు. మీసేవ దృవపత్రముల విషయంలో దరఖాస్తూ చేసిన రెండు రోజులలో సంబందిత దరఖాస్తులు కార్యాలయంలో ఇవ్వగలరు. భూ భారతి స్లాట్ బుక్ మరియు భూముల విషయములలో ఎవరు దలారులు, మధ్యవర్తిత్వం పనులు చెయ్యరాదు. ఎవరైనా వీటికి విరుద్ధంగా చేసినచో చట్ట పరమైన చర్యలు తీసుకొని, మీ యొక్క మీసేవ మరియు ఇంటర్నెట్ సెంటర్ల పై రిపోర్ట్ వ్రాసి పై అధికారులకు నివేదిక పంపుతామని హెచ్చరించనైనది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ తాసిల్దార్, మరియు మీసేవ, ఇంటర్నెట్ సెంటర్ యజమానం పాల్గొన్నారు,

# అక్రమ బదిలీలపై కార్మికులు ఆవేదన, ఆట వస్తువులు కాదు

**అక్టోబర్ 15 (సీ కే న్యూస్) చేగుంట/**
చేగుంట మండల్ వడియారం గ్రామంలో గల అపోలో కంపెనీలో కార్మికుల సమ్మె మంగళవారం నాటికి 8వ రోజు,
వారు మాట్లాడుతూ మేము అపోలో కంపెనీలో
గత 14 సంవత్సరాలుగా పనిచేస్తున్నాం మా కార్మికుల చెమటతో, మా కష్టంతో ఈ కంపెనీ ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్నము కానీ, దురదృష్టవశాత్తు ఇప్పుడు అదే కార్మికులను కంపెనీ మేనేజ్మెంట్ అక్రమంగా ఢిల్లీ, రాయపూర్, ముంబై వంటి దూర ప్రాంతాలకు బదిలీ చేస్తుందిఇది కేవలం బదిలీ కాదు, ఇది స్థానిక కార్మికులపై దాడి, వారి మాకుటుంబాలపై దెబ్బ.మన రాష్ట్రంలో పనిచేస్తున్న స్థానిక కార్మికులను ఇలా బదిలీ చేయడం పరిశ్రమ చట్టాలకు విరుద్ధం, మానవతా విలువలకు విరోధం.బదిలీ అంటే శిక్ష కాదు. అది కంపెనీ హక్కు అయితే, న్యాయం కూడా కార్మికుడి హక్కే.
మా యూనియన్ బిమ్ స్ (భారతీయ మజ్దూర్ సంఘ్) ఈ అన్యాయాన్ని సహించదు.
మేము ఇప్పటికే (డి సి ల్ ) లేబర్ అధికారులకు ఫిర్యాదు చేసాము.
మా డిమాండ్లు స్పష్టంగా ఉన్నాయి:
అక్రమంగా బదిలీ చేసిన కార్మికులను వెంటనే విధిలోకి తీసుకోవాలి.మేనేజ్మెంట్ ఈ అన్యాయ నిర్ణయాన్ని రద్దు చేయాలి.
భవిష్యత్తులో కార్మికులపై ఇలాంటి చర్యలు చేయరాదని హామీ ఇవ్వాలి.
మా ఈ పోరాటం ఎవరి మీదా ద్వేషం కాదు,
ఇది కార్మికుల గౌరవం కోసం, వారి కుటుంబ భవిష్యత్తు కోసం.
మేము సంభాషణకు సిద్ధం. కానీ బెదిరింపులకు, బలవంతపు బదిలీలకు లొంగం.
మన కార్మికుల స్వరమే మా శక్తి.
అని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ నర్సింలు, క్యాషియర్ రాజకుమార్, నవీన్, సురేష్, నర్సింలు, శ్రీనివాస్, కుమార్, కార్మికులు పాల్గొన్నారు,




# ఇంటి స్థలం ఇద్దరి మధ్యతగాదా కోర్టు కేసు పెండింగులో ఉండగా భూమి చదును చేస్తున్న రావుల వెంకటరెడ్డి



**సీకే న్యూస్ అక్టోబర్ 14 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
స్థానిక ధర్మసాగర్ రావుల నిరంజన్ రెడ్డి తండ్రి సుధీర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తన భూమిని మాకు ఎవరికి తెలవకుండా మాకు వారసత్వంగా సంక్రమించిన ఇంటి స్థలం ధర్మసాగర్ లో సర్వేనెంబర్1070, ఏ/1/2 విస్తీర్ణం 18 67. 33 చదరపు గజముల ఇంటి నెంబర్ ఇంటి నెంబర్,2/79 కలదు.
రావుల వెంకటరెడ్డి సన్నాఫ్ భుజంగ రెడ్డి ఇతను మాజీ ఉపసర్పంచ్ ధర్మసాగర్ మా ఇంటి స్థలముపై తప్పుడు దస్తావేజులు సృష్టించి, సింపుల్ సెల్ డెడ్ డాక్యుమెంట్స్ తో మా ఇంటి స్థలం గిఫ్టేడ్ నంబర్ 2984/ 2022 తేదీ 22 9 2022 వారి అమ్మ పేరు నుండి రావుల వెంకటరెడ్డి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు నేను స్థానిక పోలీస్ స్టేషన్ ధర్మసాగర్ లో ఫిర్యాదు చేయగా వారు సృష్టించిన డాక్యుమెంటు తప్పు అని ఫోర్ ని సిక్ ట్రూత్ ల్యాబ్ లో ఇది ఫేక్ డాక్యుమెంట్స్ అనే ధ్రువపరచి మాకు ఫైల్ నెంబర్ టి ఎల్ హెచ్/ డి/3 సిక్స్9/2023 తేదీ 21/12/2023 రోజున ఇచ్చినారు. ఇట్టి పత్రమును మేము తీసుకొని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హనుమకొండలో ఆశ్రయించి ఓఎస్ నెంబర్392/2023 లో కోర్టులో దావా వేయగా మాకు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినారు.
మేము ఎవరు లేని సమయంలో రావుల వెంకటరెడ్డి మధుకర్ రెడ్డి విష్ణు నా ఇంటి స్థలంలో ప్రవేశించి జెసిబి తో ఇంటి స్థలములు చదును చేస్తున్నారు నేను వారితో నా ఇంటి స్థలంలో మీరు ఎందుకు చదవడం చేస్తున్నారు అని అడగగా రావుల వెంకటరెడ్డి టేకుమట్ల విష్ణు మధుకర్ రెడ్డి నన్ను ఇంతకుముందే నిన్ను చంపేది కానీ బ్రతికి పోయావు ఇప్పుడు ఈ స్థలంలోకి వస్తే చంపి ఇక్కడే పాతి పెడతాం అని నన్ను బూతు మాటలు తిట్టుతూ నన్ను భయభ్రాంతులకు గురి చేసినారు టేకుమట్ల విష్ణు అనే వ్యక్తి మా ఇంటి సీసీ కెమెరాలు ధ్వంసం చేసిన దాని గురించి అతనిపై ఎఫ్ ఐ ఆర్ నెంబర్220/202 ఐదు నమోదు చేసినారు సదర్ వ్యక్తులతో నాకు ప్రాణహాని ఉన్నది ఇంటి స్థలం చేస్తున్న రావుల వెంకటరెడ్డి టేకుమట్ల విష్ణు మధుకర్ రెడ్డి చట్టరీత్య చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని అధికారులను కోరుకుంటూ ఉన్నాను.

# బయటకు వెళ్ళిన వ్యక్తి, తిరిగి ఇంటికి రాలేదు

**అక్టోబర్ 14 (సీ కే న్యూస్) చేగుంట /**
చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన ఎరుకల ప్రవీణ్ వయస్సు 30 సం, తండ్రి లక్ష్మయ్య. కులం. ఎరుకల, వృత్తి. జెసిబి డ్రైవర్, పోలంపల్లి గ్రామానికి చెందిన ఎరుకల ప్రవీణ్ అనే యువకుడు సోమవారం 13.10.2025 నాడు రాత్రి ఏడు గంటలకు తన ఇంటి నుండి బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో, వారు చుట్టుపక్కల వెతికిన ఆచూకీ దొరక లేకపోవడంతో, అతను ఇంట్లో నుండి వెళ్ళినప్పుడు బ్లాక్ కలర్ టీ షర్టు,నీలం రంగు జీన్స్ పాయింటు ధరించినాడు కోలా ముఖము కలిగి నలుపు రంగు కలడు, సుమారు 5.4 ఫీట్ల ఎత్తు కలడు, ఇట్టి విషయంలో అతని భార్య ఎరుకల కావేరి వయసు 25 సంవత్సరములు వృత్తి వ్యవసాయం వారి ఫిర్యాదు మేరకు చేగుంట పోలీస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు,



# బీసి బందు పర్ జస్టిస్ ను విజయవంతం చేద్దాం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య.**మండల పరిధిలోని తిరుమలపురం గ్రామంలో గోడ పత్రికలు విడుదల చేసిన ఓయూ బీసీ విద్యార్థి సంఘం ఇన్చార్జి గోదా రవీందర్. మాట్లాడుతూ రిజర్వేషన్లు ఎవరో ఇచ్చే బిక్ష కాదు అని ఇది మా హక్కు అని బీసీ విద్యార్థి సంఘం ఉస్మానియా యూనివర్సిటీ ఇన్చార్జి గోదా రవీందర్ అన్నారు.బీసీలకు రావలసిన న్యాయమైన వాటాను దక్కకుండా కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకోవడం సిగ్గుచేటఅన్నారు.ఈ కార్యక్రమంలో బండి వీరయ్య,గోదా రామారావు, హనుమంతరావు,ఉదయ్, సతీష్ రామకృష్ణ, చంద్రావు, సైదులు, వెంకటేష్, లక్ష్మీపతి,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# త్రిమూర్తి సీడ్స్ వారి రైతు అవగాహన సదస్సు.

- రైతు ప్రతి పంట పైన యాజమాన్యం పాటించాలి.
- 5544 బెస్ట్ సీడ్స్ నెంబర్ వన్.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 14.** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం,వడపర్తి గ్రామం దగ్గర రైతు సంకూరి వీర కుమార్( 9866894228) వ్యవసాయ పొలంలో నాలుగు ఎకరాలు త్రిమూర్తి సీడ్స్ వారిTMRH 5544 రకం ఎకరాలు సాగు చేశాడు, మంచి దిగుబడి రావడంతో కంపెనీ ప్రతినిధులు డిస్టిక్ ఇంచార్జ్ మల్ల మధు ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ త్రిమూర్తి సీడ్స్ 5544 రకం చాలా బాగుంది అని ఒక్కొక్క కంకి సుమారు 450 వరకు గింజలు ఉన్నాయని ఎకరాకు 45 క్వింటాల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు ఆశ బాగా వ్యక్తం చేశాడు ఈ సందర్భంగా రైతుని కంపెనీ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది రైతులు పాల్గొన్నారు. ఈ రకం సీడ్స్ డీలర్ ఈపొద్దటూరి రాజేశ్వర్ సీడ్స్ %డ% ఫెర్టిలైజార్స్ మార్కెట్ యార్డు భువనగిరి షాపులో అందుబాటులో ఉంటాయని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తసీల్ధార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య.**చింతకాని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు తసీల్ధార్ బాబ్జీ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.తాసిల్దార్ బాబ్జీ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యల గురించి పత్రికలలో కథనాలు రాసి ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి వార్తలతో పత్రిక విలువలు కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ మల్లేశ్వరి,కార్యదర్శి వెన్నబోయిన సురేంద్ర బాబు,సలహాదారుడు గండరపు రామారావు,శెట్టి సురేష్ గుడిది,పిచ్చయ్య,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,గుండ్ల రాంబాబు,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్, విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు ఆహ్వానం.

ఎస్పీ రోహిత్ రాజు




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 14,పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి,మరియు విద్యార్థులకు వ్యాసరచన పోటీలకు సంబందించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21నుండి పలు కార్యక్రమాలను నిర్వహించబడుతాయని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులతో పాటు,యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్స్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు,పోలీసు విధుల్లో పోలీసుల ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (03) ఫోటోలు మరియు తక్కువ నిడివి (03 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 25వ తేదీ లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్,10 లి 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వో కు అందజేయాలన్నారు.

**ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు**

మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు
అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన.
ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ.
ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను
సైబర్ నేరాలు ఈవ్ టీజింగ్,ర్యాగింగ్
మత్తు పదార్థాల సేవనం వాటి అనర్దాలు మరియు అవగాహన పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు,షార్ట్ ఫిల్మ్ లు మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 25 వ తారీఖు లోపు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని పి ఆర్ ఓ సెక్షన్ నందు ఇవ్వాల్సి వుంటుందని తెలిపారు.

**విద్యార్థులకు వ్యాస రచన పోటీలు**

పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు ( ఎస్సై రైటింగ్ కాంపిటీషన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలియజేసారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు కూడా ప్రదానం చేయబడతాయని అన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని ఎస్పీ సూచించారు.

**వ్యాసరచన అంశం ( ఎస్సే టాపిక్ )**

(డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు)

**పోటీలో పాల్గొనే విధానం**

1. కింద ఇవ్వబడిన లింక్‌పై క్లిక్ చేసి పాల్గొనండి: https://forms.gle/jaWLdt2yhNrMpe3eA
2. మీ పేరు, విద్యార్హత మరియు ఇతర వివరాలు నమోదు చేయండి.
3. వ్యాసాన్ని పేపర్‌పై రాసి, దానిని చిత్రం లేదా పిడిఎఫ్ ఫార్మాట్‌లో (500 పదాలు మించకూడదు) అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయండి.

మరిన్ని వివరాల కోసం 8712682121 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు.సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహించబోయే కార్యక్రమాలలో,పోటీలలో విద్యార్థులతో పాటు,ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# రోడ్డుకిరువైపుల వాహనాలు నిలుపరాదు

- నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలుబి
- యస్. ఐ వీరేందర్



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారికి ఇరువైపుల భారీ వాహనాలను నిలుపడం వలన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అటుగా వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నందున రోడ్ పైన,రహదారికి పక్కన అకారణంగా వాహనాలను నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, చలాన్లు విధిస్తామని చింతకాని యస్. ఐ వీరేందర్ ఓ ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం పందిళ్ళపల్లి గ్రామ శివారు పెట్రోల్ బంక్ సమీపంలో నిలిపివుంచిన పలు లారీలకు చలాన్లు విధించామని వాహనదారులు ఈ విషయాన్ని గమనించి అకారణంగా వాహనాలను పార్క్ చేయవద్దని ఆయన అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# హాస్టల్ భవనం సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 14, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేతాజీ రామవరం క్యాంపస్ లో ఉన్న 100 మంది విద్యార్థులకు నిర్మించబడిన హాస్టల్ భవనంను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ సందర్శించారు.ఈ హాస్టల్ భవనం ను ఉపయోగించు కొనుటకు అవకాశాలను పరిశీలించి, ప్రతిపాదనలు సమర్పించాలని బీసీ వెల్ఫేర్ ఎస్సీ వెల్ఫేర్ అధికారులను ఆదేశించడం జరిగినది. అదేవిదంగా వాటికనుగుణంగా ఇంజనీరింగ్ విభాగం వారు అంచనా లను రూపొందించాలని ఆదేశించారు.తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేతాజీ రామవరం ను కూడా పరిశీలించి అక్కడి భవనం లను వెంటనే మరమ్మత్తులు చేసే విధంగా ప్రపోజల్ ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తరగతి గదిలోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి, వారి నోట్ బుక్స్ ను పరిశీలించారు. పాఠశాలకు కావలసిన చిన్న చిన్న మరమ్మత్తులను స్కూల్ గ్రాంటు ను వినియోగించుకొని చేయించు కోవాలని, పాఠశాల పరిశుభ్రతను మొక్కల పెంపకాన్ని యాప్స్ స్వచ్ఛ మిత్రలతో ఎప్పటికప్పుడు చేయించాలని ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు.అదేవిధంగా ఉన్నత పాఠశాల యొక్క స్థలమునకు సంబంధించిన హద్దులను నిర్ధారించి పెన్సింగ్ ఏర్పాటు చేసేలా చూడాలని కొత్తగూడెం తాసిల్దార్ కి సూచించారు. ఈ సందర్శనలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి శ్రీలత , బీసీ గురుకుల ఆర్సీఓ రాంబాబు, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, టీజీవీడీసీ ఇంజనీర్లు చారి, రాజగోపాల్ ప్రధానోపాధ్యాయురాలు ద్రౌపది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి రూ.10 .62కోట్ల ఈజీఎస్ నిధులు.

- కూనంనేని కృషితో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు.
- త్వరలో పనులు ప్రారంభించి రహదారుల సమస్యను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే కూనంనేని..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 14,వివిధ పాతకాల్లో మంజూరైన నిధులతో నిర్మించిన గ్రామీణ ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు ప్రజలకు అందుబాటులోకి రాగా, మరికొన్ని రహదారులు నిర్మాణ దశల్లో వున్నాయి. ఇటీవల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకంలో నియోజకవర్గానికి మరో రూ.10 .62కోట్లు మంజూరయ్యాయి. నియోజకవర్గం లోని పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరగనుంది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ రాధారుల నిర్మాణంపై ప్రేత్యేక దృష్టి సారించడం జరిగిందని, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి వసతి వంటి సమస్యల పై ప్రేత్యేక దృష్టి సారించి దశలవారీగా పరిస్కరిస్తున్నామన్నారు. గడిచిన ఇరవై నెలల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో యనబైశాతంమేర రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, తాజాగా విడుదలైన రూ.10.62కోట్లతో మిగిలిన పనులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేష్టమన్నారు. త్వరలో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కూనంనేని తెలిపారు.

# టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ కు సన్మానం




కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), అక్టోబర్ 14,కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం అంబేత్కర్ సెంటర్ వజ్ర హెూటల్ నందు నూతనంగా టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ గా నియమితులైన గద్దల రమేష్ కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సోమవారంఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమములో కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఏడవల్లి కృష్ణ, పిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ గద్దల రమేష్ నిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేశాడు, పార్టీ కోసం అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసేవారు,గతంలో పాల్వంచ మండల అధ్యక్షులుగా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యక్రమములో చురుకుగా పాల్గొనేవారు సభ్యత్వ నమోదు కార్యక్రమములో పాల్వంచ మండలంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేసిన ఘనత రమేష్ కి దక్కింది,అదే విధంగా రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర లో కూడా పాల్వంచ నుండి ప్రజలను అత్యధికంగా పాల్గొన్నారు అనేక కార్యక్రమాల లో రమేష్ తన యొక్క సత్త చాటుకుంటూ కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ముందుకెళ్లారు రమేష్ రాబోవు రోజుల్లో మరెన్నో పదవులు అదిరొష్టించాలని కోరారు. ఈ కార్యక్రమ ములో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిలాల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అశోక్ కాంగ్రెస్ జిల్లా నాయకులు,కొమర్రాజు విజయ్, ఓబిసి మండల అధ్యక్షులు సోమయ్య, రాము నాయక్, ఐ ఎన్ టి యు సి బాలు నాయక్, యూత్ కాంగ్రెస్ సోమిశెట్టి భార్గవ్, కొత్తపల్లి సోమయ్య, గొద్ల మోహన్రావు, దండోరా శ్రీను, కటుకూరి శేఖర్, జయరాజు, రవికుమార్, యాకన్న, సందీప్, సదా,ప్రవీణ్, ఇమాన్యుల్, లాల్ సింగ్, స్వాతి రెడ్డి, దమ్మపేట, అశ్వరావుపేట, అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి, కొత్తగూడెం పాల్వంచ, సుజాతనగరం మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# బెస్ట్ అవైలబుల్ స్కీం స్కూల్ విద్యార్థుల సమస్యపై

**ఎస్టి కమిషనర్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు**



సీ కే న్యూస్ :రాష్ట్రంలో 30 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్న 200 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్?కు రాష్ట్ర ప్రభుత్వం రూ.180 కోట్ల ఫీజు బకాయి ఉందని, ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంటనే స్పందించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యతును కాపాడాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు కోరారు. మంగళవారం హైదరాబాద్ లో ఎస్టి కమిషనర్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశాసి సమస్యను వివరించారు. రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్? విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను దసరా సెలవులు తర్వాత యాజమాన్యాలు స్కూల్స్?కు అనుమతించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తే తప్ప తాము విద్యార్థులకు విద్యాబోధన చేయలేమని చేతులెత్తేస్తున్నారని లకావత్ గిరిబాబు పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల బిల్లులను విడుదల చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్? ఫీరియింబర్స్?మెంట్‌ను ఎందుకు చెల్లించడంలేదని లకావత్ గిరిబాబు ప్రశ్నించారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

- 30 వేల మంది దళిత గిరిజన విద్యార్థులను విద్య అందించాలి
- బకాయిల పేరుతో విద్యార్థులను పాఠశాలలకు అనుమతించని ప్రైవేట్ పాఠశాలలు
- గత వారం రోజుల నుంచి విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళనకు స్పందించని రాష్ట్ర ప్రభుత్వం
- ప్రభుత్వం తక్షణం స్పందించకపోతే ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడిస్తాం
- వైరా బోడేపూడి భవనంలో నిర్వహించిన మీడియా సమావేశం
- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం




సి కె న్యూస్ ప్రతినిధి:బెస్ట్ అవైలబుల్ స్కీమ్ క్రింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 238 ప్రైవేట్ విద్యా సంస్థలో 30000 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుతున్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం పథకం 20 సంవత్సరాల నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నుంచి అమలు అవుతుంది. గత రెండు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం 180 కోట్ల రూపాయలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ విద్యా సంస్థల అసోసియేషన్ విద్యార్థులను పాఠశాల రాకుండా నిలుపుదల చేశారని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం వైరాలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 16వ తేదీన జరుగు క్యాబినెట్ సమావేశంలోపు బకాయిలు విడుదల చేయకపోతే 17వ తేదీ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు నిరసన కార్యక్రమం చేపడతారని, అనంతరం అక్టోబర్ 20వ తేదీ తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయాన్ని పెద్ద ఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు ముట్టడి చేస్తారని ఆయన తెలిపారు. దళిత, గిరిజన విద్యార్థులను ప్రభుత్వం విద్యా నుంచి దూరం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టి పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం తోపాటు విద్యార్థి, దళిత సంఘాలు, ప్రజాసంఘాలు కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం నాయకులు బానోతు హరిచంద్ నాయక్, ధరావత్ నరసింహారావు నాయక్, గుగులోత్ రాజారాం నాయక్, శ్రీనివాస్ నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు పొట్టేటి మధుబాబు, ఎం.కిరణ్, గుగులోత్ నరేష్, శాఖ పుల్లమ్మ, బానోతు లింగా, తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని మండలంలో కాంగ్రెస్ కు బారి షాక్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య : తిరుమలపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలు కుటుంబలు మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిక . ఈరోజు తిరుమలపురం గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలు కుటుంబలు అనగా

1 బండి సైదులు
2 గోగుల నాగేశ్వరరావు
3 గోగుల రాంమూర్తి
4 చట్లా అరవింద్
5 బండిరాములు
6 చేపలమడుగు వీరబాబు
7 చేపలమడుగు వెంకటేశ్వర్లు తదితరులు కాంగ్రెస్ పార్టీ అస్తవ్యవస్త విధానాలు నచ్చక ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు గ్యారంటీలు అమలుచేయక పోవటం వలన కాంగ్రెస్ పార్టీ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ పట్ల ఆకర్షితులై కమల్ రాజ్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మండల నాయకులు మంకెన రమేష్,బండి రామారావు, గోగుల నరసింహారావు, వంకాయలపాటి లచ్చయ్య, గురిజాల హనుమంత్ రావు, గడ్డం శ్రీను, సామినేని అప్పారావు,పర్చగని ఏడుకొండలు, కొండ,షేక్ మదర్ షేక్, మీరాసాహెబ్ ,నాదెండ్ల వెంకటేష్,సురేష్ తదితరులు పాలొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 14,**
వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.

మంగళవారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు–కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖాధికారులు మరియు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,38,177 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉందని, అందులో సన్నరకం 2,02,862 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 35,315 మెట్రిక్ టన్నులు ఉంటాయని తెలిపారు. ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 193 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలను వివరించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389, సాధారణ గ్రేడ్ రకానికి రూ.2,369 మరియు సన్న రకంధాన్యానికి అదనంగా 500 రూపాయలు ప్రతి క్వింటాకు 2889 మద్దతు ధర నిర్ణయించబడిందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్‌లు, తేమ కొలిచే యంత్రాలు, తూకపు పరికరాలు, గన్నీ సంచులు వంటి సదుపాయాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

రైతులకు టోకెన్ల వ్యవస్థ ద్వారా రద్దీ నియంత్రణ చేపట్టాలని, రైతు ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నంబర్‌కి వచ్చే ఓటిపి ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. గన్నీ సంచులు ఆన్లైన్‌లో నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, సంచులు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు.

మన జిల్లాకు పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకను నివారించేందుకు సరిహద్దుల్లో 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే ఆన్లైన్‌లో నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు.

ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే లేదా తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సంబంధిత ఇన్‌చార్జిలపై, మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో రావాలని సూచించారు.

రైతులకు ధాన్యం విక్రయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎంఎస్‌పి ధరలు, నాణ్యత ప్రమాణాలు, సంబంధిత అధికారుల వివరాలు, సన్న వడ్లు మరియు దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి స్పష్టంగా ప్రదర్శించాలని చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్నీ సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలన్నారు.

రైతు ఐరిస్ స్కానర్ ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియ పూర్తి అవుతుందని, రైతు వ్యక్తిగతంగా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

సీఎంఆర్ 2025–26 రబీ సీజన్‌కి సంబంధించిన డెలివరీలను సకాలంలో పూర్తి చేసేలా రైస్ మిల్లులను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి రుక్మిణి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్ బాబు,డీసీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి బాబురావు, రవాణా శాఖ అధికారి వెంకటరమణ , తూనికలు–కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పదవికి కోసూరు వెంకటేశ్వర్లు (లోకల్ కేవీ) దరఖాస్తు..

- ఏఐసీసీ పరిశీలకులు మహేంద్రన్ కు వినతి అందించిన కేవీ..
- సత్తుపల్లి ఎమ్మెల్యే గెలుపులో కీలక భూమిక పోషించా.. కేవీ
- కరోనా కష్టకాలంలో కాంగ్రెస్ సభ్యత్వాలను చేర్పించిన ఘనత నాదే..



**తల్లాడ అక్టోబర్ 14 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష(డీసీసీ) బాధ్యతలను తనకు అప్పగించాలని ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోసూరు వెంకటేశ్వర్లు(లోకల్ కేవీ) దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సోమవారం ఖమ్మం సంజీవరెడ్డి భవన్ కు వచ్చిన అఖిలభారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) పరిశీలకులు మహేంద్ర న్ కు ఆయన దరఖాస్తు పత్రం అందించారు. గత 20ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో సేవలందించానని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా, అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా విధులు నిర్వహించినట్లు వెల్లడించారు. అనేకమంది ముఖ్య నాయకులతో అనుచరుడుగా ఉంటూ తల్లాడ మండలంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా విధులు నిర్వహించారు. ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన బీసీ గర్జనలో తన సంపూర్ణ మద్దతు ప్రకటించి కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు కరోనా కష్టకాలంలో సైతం పార్టీ సభ్యత్వాలను అధికంగా చేర్పించినట్లు గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తనకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులుగా తనకు బాధ్యతలు ఇవ్వాలని ఈ మేరకు పరిశీలకులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ఏఐసీసీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని పరిశీలకులు చెప్పినట్లు లోకల్ కేవీ తెలిపారు.

## పిల్లల సామర్థ్యాల పెంపుదల లో ప్రధానోపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషించాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),అక్టోబర్ 14,**పిల్లల సామర్థ్యాల పెంపుదల లో ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి తన బాధ్యత అని, పిల్లల సామర్థ్యాల పెంపుదల కోసం కృషి చేసేటట్లుగా ఉపాధ్యాయులను ఉత్తేజ పరచడం ప్రధానోపాధ్యాయుల బాధ్యత అని, దీనిని విస్మరిస్తే విద్యార్థుల ప్రగతి అగమ్య గోచరం అవుతుందని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల సమాచారం యు డేస్ లో వాస్తవ స్థితి ప్రతిబింబించేటట్లుగా నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు తమ బోధన సామర్థ్యాలు మెరుగుపరచుకునేటట్లుగా నిరంతరం ఉపాధ్యాయుల ప్రోత్సహిస్తూ ఉన్నతమైన ఫలితాలు తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. మౌలిక భాష మరియు గణిత అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠశాల పర్యవేక్షణ బలోపేతం చేసుకుంటూ ఉపాధ్యాయులకు మంచి సూచనలు సలహాలు ఇస్తూ వారిని ప్రోత్సహించి పిల్లల సామర్థ్యాలు మెరుగుపడేటట్లుగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు చేపట్టి పాఠశాల అభివృద్ధికి ఆటంకాలు లేకుండా ఉండాలంటే తల్లిదండ్రుల సమావేశాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని, ఈ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యులై వారు పనిచేసే పాఠశాలలో, ఆ గ్రామంలో మంచి గుర్తింపు పొందడానికి ఎన్నో అవకాశాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఉద్బోధించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో 100% ఫలితాలు సాధించడానికి ఇప్పటి నుండే ప్రణాళికల రూపొందించుకోవాలని, దీనికోసం గ్రామాల్లోని స్వయం సహాయక బృందాల సహకారం తో పిల్లలకు వివిధ పాఠ్యాంశాలలో సందేహాన్నివృత్తికై ట్యూషన్లు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ తరగతి గదిలో ఉన్న ప్రతి విద్యార్థి వివరాలు యూడైస్ లో, ముఖ గుర్తింపు హాజరులో, తప్పనిసరిగా ఉండేటట్లుగా చూడాలని, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని పిల్లలకి అందించేటట్లుగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ ఎస్కే. సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎస్. మాధవరావు, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగ కార్యదర్శి బి. నీరజ, జిల్లా ఫైనాన్స్ అధికారి ఏ. జగన్, సి.ఎస్.ఎఫ్ బృంద నాయకుడు నందకిషోర్, అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 14,**బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక – ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమం పై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు శ్రీలత , జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జర్లపూడి చింటు



**తల్లాడ అక్టోబర్ 14 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
కోలాహలం మురళీధర్ రాజు మన్విత దంపతుల కుమార్తె అన్నప్రాసన వేడుక మంగళవారం మంగాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జర్లపూడి చింటు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు.

ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ దుగ్గిదేవర నరసింహారావు గాదే వేణు కోలాహలం రామరాజు గాదే నరేష్ తుటారి వినోద్ దగ్గుదేవర రమేష్ గాదే శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు......

## జిల్లా కలెక్టర్ ని కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**సి కె న్యూస్ ప్రతినిధి:** సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారి పరిధిలో ఉన్నటువంటి వాటిని పరిష్కరించాలని అందులో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు గురించి మరియు కొనుగోలు సెంటర్లలో రైతులెక్కడ నష్టపోకుండా చూడవలసిన బాధ్యత అధికారుల మీద ఉంచాలని దానికి తమరి సహకారం ఉండాలన్నారు దళారుల దగ్గర ఏ ఒక్క రైతు కూడా మోసపోకుండా కాటా దగ్గర గాని రేటు దగ్గర గాని బస్తాలు దగ్గర గాని ఎక్కడా కూడా రైతు ఇబ్బంది పడకుండా చూడాలని అదేవిధంగా అనుకోకుండా వర్షాలు పడుతున్న తరుణంలో రైతులు ధాన్యం తడవకుండా ఉండేవిధంగా ముందస్తు ప్రణాళిక బద్ధమైన చర్యలు అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు

అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇల్లా సమస్యలపై బిల్స్ గురించి మరియు కొన్ని కొన్ని గ్రామాలలో కట్టుకోకుండా మిగిలిపోయిన ఇల్లులు లబ్ధిదారుల ఆమోదంతో మళ్లీ వాటిని మార్పు చేసి కొత్తవారికి ఇచ్చే ప్రణాళిక చేపట్టాలని కలెక్టర్ ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కోరటం జరిగింది.

ఇలా నియోజకవర్గంలో పలు సమస్యలుపై కలెక్టర్ కి వివరించి పరిష్కారం చెయాలి అని కోరటం జరిగిందన్నారు

## పోలీసుల దాతృత్వం.. మల్లారం గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ వితరణ..




**తల్లాడ అక్టోబర్ 14 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ: తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన కానిస్టేబుళ్లు గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటూ, పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఔదార్యాన్ని చాటుకుంటూ గ్రామస్తుల మన్నులను పొందుతున్నారు. దీనిలో భాగంగా మంగళవారం మల్లవరం గ్రామపంచాయతీకి రూ.70వేల విలువైన ఫ్రీజర్ బాక్స్ (శీతల శవపేటిక) పంచాయతీ కార్యదర్శి సిద్ధిక్ మియాకు అందజేశారు. గ్రామస్తులు చనిపోయిన సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన కానిస్టేబుల్స్ వారి ఆర్థిక సహాయంతో ఫ్రీజర్ బాక్సును గ్రామానికి వితరణ చేశారు. మల్లారం కానిస్టేబుల్స్ గ్రామానికి చేస్తున్న సేవలకు గ్రామ పెద్దలు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లారం కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ తండ్రి మరణించడంతో వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి తెలిపారు

మాజీ మంత్రివర్యులు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్




**సి కె న్యూస్ రిపోర్టర్ షేక్ అజీజ్** :సిద్దిపేట్: గంగాపూర్ గ్రామంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ గారి తండ్రి విజ్జయ్య గారు ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి గారు, మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, గ్యాదర్ కిషోర్ కుమార్, పైల్ల శేఖర్ రెడ్డి, రవీందర్ కుమార్, రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నలభై వేయిరూపాయల చెక్కుపంపిణీ...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
చింతకాని మండలం పాతర్లపాడు గ్రామనకి చెందిన అమరనేని వేంకటేశ్వర్లు గేద కరెంట్ షాక్ తో చనిపోయంది నష్ట పరిహారంగా రాష్ట్ర ప్రభుత్వం నలభై వేయిల రూపాయలు చెక్ ను %ూణూ% తిలక్ చేతులమీద అందిచడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు,ఆ %ూ జు% ఉమామహేశ్వరి మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాదరావు, తన్నీరు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు

# మానవ అక్రమ రవాణ నిర్మూలించడం మన అందరి బాధ్యత.

## ఏ ఎం ఓ, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ శ్రావ్య శృతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 14,**మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్ భద్రాద్రి కొత్తగూడెం హాల్ నందు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ .

ఈ శిక్షణలో భాగంగా డిస్ట్రిక్ట్ కలెక్టరు జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ నేను కలెక్టర్ ట్రైనింగ్ లో ఉన్నపుడు ఈ ప్రజ్వల సునీత కృష్ణన్ మాటల వల్ల చాలా విషయాలు తెలుసుకున్న,ఈ అక్రమ రవాణా అనేది చాలా రకాలుగా,చాలా పద్ధతిలో జరుగుతుంది, దీనిని మనం అందరం కలిసి నివారించాలి.

ఏ ఎం ఓ నాగరాజు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య. దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువ గా గురి అవుతున్నారు. సమాజంలో ప్రజలతో మరియు విద్యార్థులతో సన్నిహితంగా ఉండి గమనించి వారికి అవగాహనా కల్పించాలి, ముఖ్యంగా పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్స్ లో వారికి అవగాహనా కల్పించాలి. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జటిలమైన సమస్య కాబట్టి పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలి అని అన్నారు. సమాజం లో ఉన్న చాలా సమస్యలకు ఆర్థిక కారణలా తో పాటు, సామజిక కారణాలు దోహదం చేస్తాయి, మన చుట్టుపక్కల ఉండే ఇలాంటి వాళ్ళను ట్రాఫికెర్స్ టార్గెట్ చేసి, మాయమాటలు, ఉద్యోగం సినిమా అవకాశం అంటూ పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో అమ్ముతున్నారు, కాబట్టి మన డిపార్ట్మెంట్ జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు అందరు అవగాహనా కలిగి ఉండి, అప్రమతం చేయడం ద్వారా దీన్ని నిర్ములించవచ్చు. చట్టాల పైన అవగాహన పెంచుకోవాలి అని అన్నారు

ప్రజ్వల కోఆర్డినేటర్ శ్రావ్య శృతి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించు కోవచ్చు, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీని బారిన పడుతున్నారు. ముఖ్యంగా యువత, పిల్లలు ఆకర్షణకు గురి అయి, పట్టణాలకు వచ్చి వ్యభిచార గృహలలో అమ్మబడుతున్నారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 32 వేల మంది అమ్మాయిలను మహిళలను కాపాడడం జరిగింది. ఇందులో చిన్న పిల్లలు, యువతులు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారు. సైబర్ ట్రాఫికింగ్ ద్వారా ఈ అక్రమ రవాణా చాలా పెరిగి పోయింది, ముఖ్యంగా విద్యార్థులు అనవసరం అయినా అప్స్ ద్వారా పర్సనల్ ఫొటోస్ వీడియోస్ పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు. మీరు జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న మన సిబ్బంది ఈ విషయాలపై అవగాహనా పొంది ఇతరులకు అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ చెన్నకేశవులు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ అదారిత అక్రమ రవాణా, చట్టాలు బి ఎన్ ఎస్, ఐ టి పి ఏ, పొక్స్ , పి సి ఎం ఎ , సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181 ల గురించి చెప్పడం జరిగింది

ఇందులో భాగంగా పి పి మౌలిక మాట్లాడుతూ బాలబాలికల పై జరుగుతున్న లైగిక నేరాల గురించి మాట్లాడం జరిగింది పిల్లలతోని మనం ఎలా ఉండాలి మరియు ఎలా రక్షించాలి అనే అంశం పై మాట్లాడం జరిగింది.

ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజ్వల కోఆర్డినేటర్ శ్రావ్య శృతి , ఆర్ పి మౌలిక , అసిస్టెంట్ కోఆర్డినేటర్ చెన్నకేశవులు , జిల్లా లోని పాఠశాల నుండి స్కూల్ అసిస్టెంట్ టీచర్ పాల్గొన్నారు.

# సంగాయిగుట్ట తండా బాధితురాలికి న్యాయం చేయాలి





- ఇది దేశం సిగ్గుపడాల్సిన చర్య
- చెట్టుకు కట్టి అత్యాచారం చేసి.. చంపినా సమాజం స్పందించకపోవడం దారుణం
- మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

**సి కె న్యూస్ ప్రతినిధి:**సంగాయిగుట్ట తండా కు చెందిన ఓ గిరిజన మహిళను కొందరు దుర్మార్గంగా చెట్టుకు కట్టేసి అత్యాచారం చేసి.. చంపిన ఘటనపై మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం నాడు మెదక్ లోని సంగాయిగుట్ట తండాకు చేరుకొని బాధిత కుటుంబీకులను పరామర్శించారు. సదరు బాధితురాలికి ఐదుగురు చిన్నపిల్లలు ఉన్నారని, ఒక అడ్డా కూలి పై ఇంత దారుణానికి పాల్పడిన వ్యక్తులను వెంటనే పట్టుకుని చట్టపరంగా శిక్షించాలన్నారు. ఆ మహిళను హత్య చేయడంతో ఆమె కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ను కలిసిన రాములు నాయక్ వెంటనే కేసులో పురోగతి సాధించాలని విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆర్థిక సాయం అందించారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేలా ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. బాధితురాలు పిల్లల్ని రెసిడెన్షియల్ స్కూల్లో అడ్మిషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# వైయస్ఆర్‌సీపీని సంస్థాగతంగా బలోపేతం చేద్దాం

**వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శులు (పార్లమెంట్) సమావేశం**

**తాడేపల్లి: సి కె న్యూస్ ప్రతినిధి:**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేద్దామని వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు(పార్లమెంట్) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లేళ్ళ అప్పిరెడ్డి, ఆలూరు సాంబశివారెడ్డి, పూడి శ్రీహరి, పలువురు ఇతర నాయకులు హాజరయ్యారు. పార్టీ పదవులను ఒక బాధ్యతగా భావించి చిత్తశుద్ధితో పనిచేయాలని, ఉత్సాహంగా పనిచేసే వారిని గుర్తించి పార్టీ కమిటీలలో ప్రాధాన్యతనివ్వాలని రాష్ట్ర కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. %–%నకిలీ మద్యంపై చంద్రబాబు అడ్డగోలుగా బరితెగించి వ్యవహరిస్తున్నారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి మద్యం అసలుదా నకిలీదా అని తెలుసుకునేలా యాప్ పెట్టలేదు, చంద్రబాబు పెట్టారంటే నకిలీ మద్యం ఉన్నట్లే కదా. చంద్రబాబు తప్పుల మీద తప్పులు చేస్తూ కూడా అడ్డంగా బుకాయిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కొందాం%–% అని సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు.

**ఇంకా ఆయన ఏమన్నారంటే...**

వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులుగా మీకు ఇచ్చిన పదవులు అంటే ఒక జవాబుదారీతనం, పరిధి ఉండాలని మన నాయకుడు జగన్ గారు ఆలోచించి మీకు ఈ బాధ్యతలు అప్పగించారు. మీరు పార్టీ కేంద్ర కార్యాలయం, రీజనల్‌కోఆర్డినేటర్లు, పార్లమెంట్ పరిశీలకులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. 175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసే సపోర్ట్ సిస్టమ్‌లో మీరు కీలకంగా ఉంటారు. వైయస్ఆర్‌సీపీలో లక్షలాది మంది క్రియాశీలకంగా పనిచేసే కార్యకర్తలు ఉన్నారు, పార్టీని అభిమానించే కోట్లాది మంది ప్రజలు ఉన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఉవ్వెత్తున ఎగిసి పడి మనం పోరాటాలు చేస్తున్నాం. సమర్ధవంతంగా పనిచేసే వారిని గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించి ముందుకెళుతున్నాం. చంద్రబాబు గ్యాంగ్ బరితెగించి అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు, దానిని ధీటుగా ఎదుర్కుందాం. మనం సంస్థాగతంగా బలోపేతం అయినప్పుడే ఇవన్నీ ధీటుగా ఎదుర్కోగలుగుతాం. గ్రామాలు, వార్డులలో కమిటీల నియామకంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టినప్పుడే మనం అనుకున్న ఫలితాలు సాధించగలుగుతాం. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలి, ప్రతి అనుబంధ విభాగం క్రియాశీలకంగా పనిచేయాలి, మీరంతా కీలక బాధ్యతల్లో ఉన్నారు కాబట్టి తగిన విధంగా పనిచేయాల్సి ఉంది. నియోజకవర్గంకు పార్టీ కేంద్ర కార్యాలయానికి మీరు కళ్ళు చెవులులా పనిచేయాలి. ఇందుకు అవసరమైన యాప్‌ను కూడా సిద్దం చేశాం. డేటా ప్రొఫైలింగ్ జరుగుతుంది. మీకు అప్పగించిన బాధ్యతలు పూర్తిస్థాయిలో చిత్తశుద్ధిగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషిచేయాలి. పార్టీ సంస్థాగత నిర్మాణంపై మనం దృష్టిపెట్టడం వల్ల పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమం కూడా విజయవంతం అవుతుంది. కమ్యూనికేషన్ అనేది విస్తృతంగా పెరగడం వల్ల దాని ఫలితాలు కూడా మనం చూస్తున్నాం. స్ధానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా పూర్తిస్థాయిలో సిద్దంగా ఉందాం. పార్టీ కోసం ఉత్సాహంగా పనిచేసేవారికి కమిటీలలో తగిన ప్రాధాన్యతనిచ్చి వారి సేవలను వినియోగించుకుందాం, పార్టీ కమిటీలు, సంస్థాగత నిర్మాణం విషయంలో పుంగనూరు, మడకశిర నియోజకవర్గాలను మోడల్ గా తీసుకుని ముందుకెళ్ళాలి.

నకిలీ మద్యంపై చంద్రబాబు అడ్డగోలుగా బరితెగించి వ్యవహరిస్తున్నారు, సడెన్‌గా ఒకడు ఆఫ్రికానుంచి వస్తాడు, అతనికి రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతారు, అతని వీడియో బయటికి వస్తుంది, జోగి రమేష్ పేరు చెబుతాడు, అతను చెప్పినందుకే చేశానంటాడు, వెంటనే ఈ రోజు కానీ రేపు అతని పేరు ఈ కేసులో చేర్చినా చేరుస్తారు. అడ్డంగా దొరికామనే భయంతో చంద్రబాబు ఇలా వ్యవహరిస్తున్నారు. ఒక ముఖ్యమంత్రి మద్యం కల్తీనా లేక ఒరిజినల్‌ఆ తెలుసుకోవడానికి యాప్ పెట్టడమంటే దాని అర్ధం కల్తీ జరిగిందనే కదా, బెల్ట్ షాప్‌లు ఉన్నాయని ఒప్పుకున్నారు. కల్తీ మద్యం అసలు మద్యంలా చూపించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. భారతదేశంలో మొదటిసారి ఒక సీఎం ఇలా యాప్ పెట్టడం చూస్తున్నాం. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు పెట్టాం, ఆ దుకాణాలకు వచ్చిన మద్యం ఏ డిస్టిలరీ నుంచి వచ్చిందనేది, దాని అమ్మకం జరిగితేనే డిస్టిలరీకి డబ్బులు వెళ్ళే విధంగా క్యూఆర్ కోడ్ పెట్టాం. పక్కాగా పకడ్బందీగా లిక్కర్ సేల్స్ జరిగాయి. కానీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం కల్తీ మద్యం డోర్ డెలివరీ చేస్తుంది. 24 గంటలు బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లు పెట్టి నకిలీ మద్యం ఏరులై పారిస్తున్నారు. మెడికల్ కాలేజీలు ప్రభుత్వం ఉచితంగా చేస్తే ప్రజలకు నష్టమంటున్నాడు చంద్రబాబు, పీపీపీలో మెడికల్ కాలేజీలు మంచిదని చెబుతున్నాడు, తను చేస్తున్న తప్పును కూడా బలంగా చెబుతున్నాడు. వైయస్ జగన్ గారు ప్రజలకు చేసిన మంచి స్పష్టంగా కనిపిస్తుంది. మీరంతా మీ గళాన్ని బలంగా వినిపించాలి. మనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని గట్టిగా ఎదుర్కోవాలి.

# భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా గంటీల వెంకటేష్ నియామకం..



**రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం, సి కే న్యూస్** తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన గంటీల వెంకటేష్ మంగళవారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా గంటీల వెంకటేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్,రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంటీల వెంకటేష్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే గారు క్రీడా మైదానంలో బంకులు తొలగించాలి..

- పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి
- బి.మహేంద్ర బాబు డిమాండ్.




**ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ అక్టోబర్ 14,**గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ మైదానంలో అక్రమంగా ఏర్పాటు చేసిన బంకులను తొలగించి, అవినీతికి పాల్పడిన మునిసిపల్ అధికారుల చిట్టా బయట పెట్టిస్తాని సవాల్ చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా ఇప్పుడు ఎందుకు తొలగించలేకపోతున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు ప్రశ్నించారు.మంగళవారం స్థానిక పట్టణంలో న్యూడెమోక్రసీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా కార్యదర్శి బి మహేంద్ర బాబు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో వివర్స్ కాలనీ నందు ఆట స్థలాన్ని కబ్జా చేసి.. ఆట మైదానంలో అక్రమంగా షెడ్లను నిర్మించి వాటిని కూరగాయల వ్యాపారానికి లీజుకు ఇవ్వడం జరిగింది. చేనేత పితామహుడు పద్మశ్రీ మాచాని సోమప్ప 1947 సంవత్సరంలో ఎమ్మిగనూరు పట్టణంలోని రాబోవు తరాల వారికి ఉపయోగ పడాలనే ఉద్దేశంతో క్రీడా మైదానం కోసం స్థలం కేటాయించి లే అవుట్లో రిజర్వ్ ఫార్ ప్లే గ్రౌండ్ అని స్పష్టంగా తెలియచేశారని పేర్కొన్నారు. ప్రతి దినం అదే స్థలంలో యువకులు, వృద్ధులు ఆటలు ఆడుతూ, వ్యాయమం చేస్తూ నిత్యం బిజీగా ఉంటారని తెలిపారు. ఏటా జరిగే శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సంధర్భంగా ఈ వైడబ్ల్యూసిఎస్ స్థలంలో కర్నూలు జిల్లాతో పాటు వివిధ రాష్ట్రాల ప్రజలు సైతం గర్వించే విధంగా క్రికెట్, ఒంగోలు ఎద్దుల బండ లాగు బలప్రదర్శన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా మైదానం సోసైటి ఆస్తుల్లో భాగం కాదని అలాంటప్పుడు వైడబ్ల్యూసిఎస్ సభ్యులు ఇందులో కాంప్లెక్స్, షెడ్లను ఏలా నిర్మిస్తారని ప్రశ్నించారు. మునిసిపల్ అధికారులు గత వైసీపీ ప్రభుత్వ హయం నుంచి అక్రమంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను తోలగిస్తామని మునిసిపల్ అధికారులు, ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర రెడ్డి కాలయాపన చేస్తున్నారే తప్ప వాటిపై చర్యలు తీసుకోవడం లేదని,మరి రేకుల షెడ్లును తోలగించేది ఎన్నడో ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర రెడ్డి చెప్పాలన్నారు. ఈ బంకులకు సొసైటి ప్రాపర్టీ టాక్స్ కూడా వేయించుకున్నట్లు సమాచారం ఉందని, ఈ విషయం తెలిసినా కూడా ఇలాంటి సమయంలో కూడా ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర రెడ్డి ఎందుకు బంకులు తొలగించలేకపోతున్నారని ప్రశ్నిస్తున్నామన్నారు. ఇలాగే వదిలేస్తే రాబోయే రోజుల్లో ఎమ్మిగనూరు పట్టణంలో క్రీడాకారులకు ఆటలాడేందుకు స్థలం లేకుండా స్థలం కబ్జాకు గురయ్యే పరిస్థితి ఉందన్నారు. ఎమ్మిగనూరు పట్టణ ప్రాంత ప్రజలు తరుపున, బంకులను తొలగించాలన్నారు. లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పి.డి.ఎస్.యు నాయకులు శివ,గోవర్ధన్, అజయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని మరియు ముదిగొండ మండలాల ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు బదిలీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య**

ఇసుక అక్రమ రవాణా గురించి చింతకాని మండలం చిన్న మండవ గ్రామ పంచాయతీ కార్యదర్శిను మరియు ముదిగొండ మండలం గంధసిరి గ్రామం పంచాయతీ కార్యదర్శి ను పెద్దమండవ గ్రామ పంచాయతీ కార్యదర్శిను బదిలీ చేయడం జరిగింది



CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## భాషా నైపుణ్యాల నిర్మాణం పుట్టినప్పటి నుంచే

**నేరుగా మాట్లాడటం.. మాట్లాడేలా ప్రోత్సహించటం**

మాట, చదువు, రాత.. మనిషి జీవితంలో, వ్యక్తిత్వ అభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తాయి. ఈ భాషా నైపుణ్యాలను చిన్నప్పటి నుంచే పిల్లలకు అలవడేలా చేయటం చాలా ముఖ్యం. తల్లిదండ్రులను, తోబుట్టువులను, చుట్టుపక్కల వారిని అనుకరించటం ద్వారానే వీటిని శిశువులు గ్రహిస్తారు, నేర్చుకుంటారు. అందువల్ల ఇంట్లో భాషను నేర్చుకోవటానికి అనుగుణమైన వాతావరణాన్ని కల్పించాలి. ఇలాంటి వాతావరణంలో పెరిగిన పిల్లలు మరింత బాగా మాట్లాడటం, చదవటం, రాయటం చేస్తున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి తల్లిదండ్రులు దీని విషయంలో చొరవ తీసుకోవాలి.

**పుస్తకాలు చదివి వినిపించటం.. ప్రశ్నించటం**

రోజూ పిల్లలకు పుస్తకాలు చదివి వినిపించాలి. పుట్టినప్పటి నుంచే శిశువులకు కథలు చదివి వినిపించొచ్చు. అన్ని వయసుల పిల్లలకు అనుగుణమైన కథలు అందుబాటులో ఉన్నాయి. కాస్త పెద్ద పిల్లలైతే తమకు నచ్చినవీ అడుగుతారనుకోండి. పుస్తకంలోని అక్షరాలు, బొమ్మలను వేలితో చూపిస్తూ చదవాలి. పేజీలను తిరగేసేలా పిల్లలను ప్రోత్సహించాలి. ఆ పేజీలోని అక్షరాలను, బొమ్మలను పిల్లలు చేత్తో తాకేలా చేయాలి కూడా. చదవటమే కాకుండా దాని గురించి మాట్లాడాలి. ఉదాహరణకు– కథలో ఏం జరిగిందో, తర్వాత ఏం జరుగుతుందో చెప్పమనొచ్చు. దీంతో పిల్లల్లో ఉత్సుకత, జిజ్ఞాస పెరుగుతాయి. ఊహా శక్తీ పెంపొందుతుంది.కథలు, ఆయా విషయాలకు సంబంధించిన ప్రశ్నలు అడగాలి. ఎవరు, ఏమిటి, ఎప్పుడు, ఎందుకు, ఎలా.. ఇలాంటివి అడిగి.. వారిని సమాధానాలు చెప్పేలా ప్రోత్సహించాలి. ఇంకా పూర్తిగా మాటలు రాకపోయినా శబ్దాలు, పదాలతో స్పందించేందుకు అవకాశమివ్వాలి.

పుట్టినప్పటి నుంచే పిల్లల వంక చూస్తూ వారితో మాట్లాడాలి. అలాగే వారి చుట్టుపక్కల తిరుగుతున్నప్పుడూ.. పనులు చేస్తున్నప్పుడూ మాట్లాడాలి. ఉదాహరణకు– పక్కన కూర్చొని దుస్తులు మడత పెడుతూ మాట్లాడొచ్చు. ఎత్తుకొని ఎక్కడికైనా తీసుకెళ్తున్నప్పుడైనా మాట్లాడొచ్చు.

**వీలైనంత వరకూ తరచూ మాతృభాషలోనే మాట్లాడాలి.**

తిరిగి శిశువులు మాట్లాడలేరని అనుకోవద్దు. మాటలకు స్పందించేందుకు అవకాశం ఇవ్వాలి. మాటలను మధ్యలో ఆపేసి వారు ఉంగా ఉంగా, కేరింతలు కొట్టటం వంటి వాటితో ప్రతిస్పందించేందుకు వీలు కల్పించాలి.

కుటుంబ సభ్యులు, అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్య, ఇంటికి వచ్చే స్నేహితులు, బంధువులు అంతా పిల్లల చుట్టుపక్కల ఉండి. మాట్లాడుకోవాలి. అలాగే పిల్లలతోనూ మాట్లాడటానికి ప్రయత్నించాలి.

# ‘చక్కని గుండె’ కోసం అమెరికా హార్ట్ అసోసియేషన్ సూచిస్తున్న ఆహారం

**గుండె జబ్బుల విషయంలో ఆహారం కీలక పాత్ర**

**కొన్ని రకాల ఆహారంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ ముప్పు**

**నాలుగు రకాల డైట్ నమూనాలను వెల్లడించిన యూఎస్ సంస్థ**



తీసుకునే ఆహారం, జీవనశైలి గుండెపై ఎంతో ప్రభావం చూపిస్తాయి. నేడు గుండె జబ్బులు పెరిగిపోవడానికి ఆహారం విషయంలో సరైన నియమాలు పాటించకపోవడం ప్రధాన కారణం కాగా, సరైన నిద్ర లేకుండా, శారీరక వ్యాయామం లేని జీవన విధానం కూడా ప్రభావం చూపిస్తోంది. మరి ఈ క్రమంలో గుండెకు హాని చేయని ఆహారం ఏది? అన్న సందేహం ఎక్కువ మందికి వస్తుంటుంది. ఎందుకంటే ఆహారం విషయంలో ఒక్కొక్కరు ఒక్కో రకంగా చెబుతుండడంతో పెద్ద అయోమయం నెలకొంది. అందుకే అమెరికన్ హార్ట్ అసోసియేషన్ గుండె జబ్బుల రిస్క్ ను తగ్గించే పలు రకాల డైట్ వివరాలను విడుదల చేసింది.

**ఆహారం పాత్ర**

గుండె జబ్బుల విషయంలో ఆహారం పాత్ర కచ్చితంగా ఉంటుంది. మనం తీసుకునే ఆహారం రక్తపోటు నియంత్రణపై ప్రభావం చూపిస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. ఈ రెండూ గుండె జబ్బులకు కారణమయ్యే పెద్ద సమస్యలు. కనుక రక్తపోటు, కొలెస్ట్రాల్ ను పెంచని ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

**డాష్ డైట్**

డాష్ అంటే.. డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్. రక్తపోటును నియంత్రణలో ఉంచేందుకు రూపొందించిన ఆహార నమూనా ఇది. ఉప్పు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలను తీసుకోవాలి. పాల ఉత్పత్తులు తీసుకోవచ్చు కానీ తక్కువ ఫ్యాట్ ఉండేవి ఎంపిక చేసుకోవాలి. లీన్ ప్రొటీన్ తీసుకోవాలి.

**పెస్కాటేరియన్ డైట్**

ఇది శాకాహారం. పండ్లు, కూరగాయలు, నట్స్, సీడ్స్, తృణ ధాన్యాలు, డైరీ ఉత్పత్తులను ఈ ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. మీట్, చికెన్ కు దూరంగా ఉండాలి. కావాలంటే చేపలను తీసుకోవచ్చు.

**మెడిటెర్రానియన్ డైట్**

ఇది మంచి సమతులాహారం. ఆరోగ్యకరమైన ఆహారంగా దీనికి గుర్తింపు కూడా లభించింది. మొక్కల ఆధారిత ఆహారం ఇది. తృణ ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, నట్స్, మూలికలు, దినుసులు, పప్పు ధాన్యాలను ఇందులో భాగంగా తీసుకోవాలి. యుగర్ట్, చీజ్, చికెన్, గుడ్లను పరిమితంగా తీసుకోవచ్చు.

**లాక్టో ఓవో వెజిటేరియన్ డైట్**

మొక్కల ఆధారిత ఆహారానికితోడు డైరీ ఉత్పత్తులు, గుడ్లను ఇందులో తీసుకోవచ్చు. గుడ్లు మినహా చికెన్, చేపలు, మీట్ ను కూడా తీసుకోకూడదు.


# డయాబెటిస్ ఉన్న వారు పుచ్చకాయ తినొచ్చా..?

**పుచ్చకాయలో గ్లైసిమిక్ ఇండెక్స్ కొంచెం ఎక్కువే**

**అయినా 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్**

**విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ, కేలరీలు తక్కువ**

**మోస్తరుగా తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు**





వేసవిలో ఎక్కువ మంది ఇష్టంగా తినే పండ్లలో పుచ్చకాయ కూడా (వాటర్ మెలాన్) ఒకటి. రుచితో పాటు అధిక శాతం నీరు ఉండే పుచ్చకాయ పోషకాల నిలయం. పుచ్చకాయలో సహజ చక్కెర పరిమాణం అధికంగా ఉంటుంది. దీంతో దీన్ని డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న వారు తినొచ్చా? అన్న సందేహం వస్తుంటుంది. దీనికి నిపుణులు పరిమితంగా తినొచ్చని సూచిస్తున్నారు. వాటర్ మెలాన్ లో కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్ ఏ, సీ, ఫైబర్ ఉండడం అనుకూలం. లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కూడా లభిస్తుంది. ఇది కేన్సర్, గుండె జబ్బుల నుంచి రక్షణనిచ్చే యాంటీ ఆక్సిడెంట్. పుచ్చకాయలో 92 శాతం నీరే ఉంటుంది. మిగిలినది ఫైబర్. కనుక పండ్లలో ఇదొక మంచి ఎంపిక అవుతుంది. అధిక నీటి పరిమాణం వల్ల వేసవిలో శరీరంలో తగినంత నీటి పరిమాణం ఉండేందుకు ఈ పండు అనుకూలిస్తుంది. ఇందులో ఫొలేట్, పొటాషియం, ఫైటో కెమికల్స్, మినరల్స్ కూడా ఉంటాయి.

వాటర్ మెలాన్ గ్లైసిమిక్ ఇండెక్స్ 72. ప్రతీ పదార్థానికీ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంటే తిన్న తర్వాత ఎంత వేగంగా గ్లూకోజ్ గా మారిపోతుందన్నది ఈ ఇండెక్స్ చెబుతుంది. జీఐ 72 అంటే మోస్తరు నుంచి అధికం అని అర్థం. మధుమేహులు జీఐ తక్కువగా ఉన్నవి తీసుకుంటే మంచిది. మరి పుచ్చకాయలో జీఐ కొంచెం ఎక్కువగా ఉన్నందున తీసుకోవచ్చా? అన్న సందేహం తప్పకుండా వస్తుంది. కాకపోతే పుచ్చకాయలో 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్ అవ్వడం వల్ల, తిన్న వెంటనే అది గ్లూకోజ్ గా మారిపోదు. ఫైబర్ ఉండడం వల్ల నిదానంగానే రక్తంలోకి విడుదల అవుతుంది. అందుకని పరిమితంగా తీసుకోవడం మధుమేహులకూ మంచిదే.

# సినిమాలు లేవు కానీ అవి మాత్రం ఫుల్లు..!



బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ టాలెంట్ గురించి తెలిసిందే. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి సూపర్ స్టార్ మహేష్ 1 నేనొక్కడినే సినిమాతో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన కృతి సనన్ అప్పటి నుంచి తన టాలెంట్ చూపిస్తూ వచ్చింది. బాలీవుడ్ లో తనని చూసి హేళన చేసిన వారిని మళ్లీ తన గురించి పొగిడేలా చేసుకుంది అమ్మడు. కృషి, పట్టుదల ఉంది కాబట్టే కృతి సనన్ కెరీర్ అప్ అండ్ డౌన్స్ అన్నిటినీ తట్టుకుంటూ వస్తుంది. ఐతే ఆదిపురుష్ తో పాన్ ఇండియా అటెంప్ట్ చేసినా సరే అది వర్క్ అవుట్ కాలేదు. లాస్ట్ ఇయర్ క్రూ, దూ పట్టి ఇంకా మరో సినిమా చేసింది. ఐతే కృతి సనన్ కెరీర్ ఒకప్పటిలా దూకుడుగా లేదని అర్థమవుతుంది. ప్రస్తుతం అమ్మడు తెర ఇష్క్ మైన్ సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తోనే సినిమాపై ఒక రేంజ్ అంచనాలు పెంచారు. ఐతే సినిమాల విషయాల్లో వెనకపడినా సరే వాణిజ్య ప్రకటనల్లో మాత్రం అమ్మడు దూసుకెళ్తుంది. ముఖ్యంగా ఐపిఎల్ సీజన్ అయ్యే సరికి ఓవర్ ఓవర్ కి మధ్యలో ఏదో ఒక యాడ్ లో కృతి సనన్ కనిపిస్తుంది.ప్రస్తుతం అమ్మడు మోటరోలా తో పాటుగా లెదర్ హ్యాండ్ బ్యాగ్స్ కంపెనీకి బ్రాండింగ్ చేస్తుంది. ఇవి రెండే కాదు మరో బ్రాండ్ కి అంబాసిడర్ గా ఉంటుంది. ఐపీఎల్ సీజన్ లో ఏ భాషలో మ్యాచ్ చూసినా అందరికీ కృతి సనన్ యాడ్ మాత్రం దర్శనమిచ్చింది. కృతి సనన్ కూడా సినిమాల గ్యాప్ లో ఇలా తనకు ఇష్టమైన మోడలింగ్ చేయడాన్ని ఎంజాయ్ చేస్తుంది.కెరీర్ విషయంలో పెద్దగా పట్టింపులు ఏమి లేనట్టు కనిపిస్తున్న కృతి సనన్ తన దాకా వచ్చిన ఏ అవకాశాన్ని వదలకూడదని ఫిక్స్ అయ్యింది. తెలుగులో కెరీర్ మొదట్లోనే 1 నేనొక్కడినే, దోచెయ్ సినిమాలు చేసిన కృతి సనన్ మళ్లీ ఇటు వైపు రావాలన్న ఆలోచన లేదన్నట్టుగా కనిపిస్తుంది. కృతి సనన్ సినిమాలు ఎలా ఉన్నా యాడ్స్ లో ఆమె ఆడియన్స్ ని అలరిస్తుంది. ఐతే యాడ్స్ ఎన్ని చేసినా సినిమాల రేంజ్ సినిమాలే కాబట్టి కృతి సనన్ మళ్లీ తెర మీద మంచి పాత్రల్లో ప్రేక్షకులను అలరించాలని కోరుతున్నారు ఆమె ఫ్యాన్స్.




సోనాక్షి సిన్హా హృదయాలను గెలుచుకున్న టైమ్‌లెస్ రెడ్ శారీ లుక్



మృదువైన పింక్ చీరలో మనోహరమైన చిరునవ్వుతో వాణి భోజన్

# కేతికా పాప.. ట్రాక్ లోకి వచ్చినట్లేనా?



కేతికా శర్మ టాలీవుడ్‌లో తనదైన ముద్ర వేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నిస్తోంది. 2016లో 'రొమాంటిక్' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, తన గ్లామర్, నటనతో అభిమానులను ఆకర్షించింది. 'రంగ రంగ వైభవంగా', 'లక్ష్య' సినిమాల్లో కూడా నటించినప్పటికీ, ఆమె కెరీర్ ఊహించిన స్థాయిలో ఊపందుకోలేదు. చాలా కాలంగా స్టార్ హీరోయిన్ గా క్రేజ్ ఆదుకోవాలని చూస్తున్న కేతికాకు సరైన అవకాశాలు రాక, కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొంది. అయితే, ఇటీవల ఆమె కెరీర్‌లో కొత్త మలుపు చోటుచేసుకుంది. కేతికా నటించిన 'సింగిల్' సినిమా మే 9 విడుదలై బాక్సాఫీస్ వద్ద హిట్ టాక్ తెచ్చుకుంది. శ్రీ విష్ణు సరసన నటించిన ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో ఆమె నటన, గ్లామర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సినిమా రూ. 25 కోట్ల గ్రాస్‌తో రెండో వారంలోనూ బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఈ సక్సెస్‌తో కేతికా మరోసారి దర్శక నిర్మాతల దృష్టిని ఆకర్షించింది, ఆమె కెరీర్‌లో కొత్త ఊపిరి లభించినట్లు కనిపిస్తోంది. లేటెస్ట్ గా కేతికాకు మాస్ మహారాజ్ రవితేజ నటిస్తున్న నెక్స్ట్ సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం దక్కింది. 'అనార్కలి' టైటిల్‌తో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కేతికా తో పాటు మరో హీరోయిన్ కూడా రవితేజ సరసన నటించనున్నట్లు టాక్. సినిమాను కిషోర్ తిరుమల డైరెక్ట్ చేయనున్నాడు. ఈ అవకాశం కేతికా కెరీర్‌లో కీలక మలుపుగా మారనుందని అంటున్నారు. రవితేజతో సినిమా అవకాశం దక్కడం కేతికాకు టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించే అవకాశాన్ని తెచ్చిపెట్టింది. ఈ సినిమా షూటింగ్ జూన్ లో మొదలవనుంది, అలాగే చిత్రంలో కేతికా పాత్ర స్టైలిష్ లుక్‌తో ఆకర్షణీయంగా ఉంటుందని టాక్. ఈ సినిమా కోసం ఆమె ఇప్పటికే సన్నాహాలు మొదలుపెట్టింది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆమె కసిగా ఉన్నట్లు సమాచారం. 'సింగిల్' సినిమా సక్సెస్ తర్వాత కేతికా కాన్ఫిడెన్స్ రెట్టింపు అయింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడటంతో, వరుస అవకాశాలు వస్తున్నాయి. రవితేజ సరసన నటించే అవకాశం ఆమె కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. మొత్తంగా, కేతికా శర్మ కెరీర్ ఇప్పుడు సరైన ట్రాక్‌లోకి వచ్చినట్లు కనిపిస్తోంది. ఇక రాబోయే సినిమాలు బాక్సాఫీస్ వద్ద అమ్మడికి ఎలాంటి ఫలితాలను ఇస్తాయో చూడాలి.